



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 9 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 19 శుక్రవారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -9 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 19 FRIDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00


## మంగళగిరిలో దుమ్మురేపిన నారా లోకేష్ నామినేషన్ ర్యాలీ



మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో నేటి నుండి నామినేషన్ల పర్వం మొదలైంది. దీంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.నేడు మంగళగిరిలో లోకేష్ తరపున స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేయనున్నారు. మంగళగిరిలో లోకేష్ నామినేషన్ హడావిడి దుమ్ము రేపుతుంది.

**లోకేష్ నామినేషన్ పత్రాలకు పూజలు :** మంగళగిరిలో నేడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తరపున నామినేషన్ వేసే క్రమంలో స్థానిక టిడిపి నాయకులు నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు. నామినేషన్ వేయడానికి వెళ్లేముందు కూటమి నేతలు లోకేష్ నామినేషన్ కు పూజలు నిర్వహించారు. పాత మంగళగిరి సీతారామ కోవెలలో నారా లోకేష్ నామినేషన్ పత్రాలతో టిడిపి, బిజెపి, జనసేన కు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నేతలు పూజలు నిర్వహించారు.

**10 వేల మందితో భారీ ర్యాలీ**: నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు. ఇక ఆలయం వెలుపల హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు సర్వమత ప్రార్థన లు జరిపారు. ఆలయం నుండి భారీ ర్యాలీగా నామినేషన్ దాఖలుకు బయలుదేరారు. దాదాపు పదివేల మంది కార్యకర్తలు, అభిమానులు నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు.

**నామినేషన్ దాఖలుకు భారీగా తరలివచ్చిన కూటమి నాయకులు:** మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో లోకేష్ తరపున స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేసి, ఎన్నికలలో లోకేష్ ను గెలిపించాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు, యువత తోపాటు ప్రజలు తరలివచ్చారు.

**లోకేష్ నామినేషన్ ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం:** మంగళగిరిలో నారా లోకేష్ నామినేషన్ ర్యాలీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు లోకేష్ ను ఆదరిస్తున్నారని, ర్యాలీ సందర్భంగా అడుగడుగునా మహిళలు, పట్టణ ప్రజల నీరాజనాలు పలుకుతున్నారని తెలుగుదేశం ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. నియోజకవర్గం నలుమూలల నుంచి ద్విచక్ర వాహనాలపై తరలివచ్చిన వేలాదిమంది టిడిపి-జనసేన-బిజెపి కార్యకర్తలు లోకేష్ కోసం ముందుకు సాగుతున్నారని, మిద్దెసెంటర్, వైష్ణవి కళ్యాణమండపం, పాతబస్టాండు మీదుగా కొనసాగుతున్న ర్యాలీలో భారీగా కూటమినేతలు పాల్గొన్నారని టిడిపి పేర్కొంది.

**మంగళగిరిలో మోత పుట్టిస్తున్న టీడీపీ** : పసుపుజెండాలు, టోపీలు ధరించి ఉత్సాహంగా ర్యాలీలో తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటున్నారని వీడియోలను షేర్ చేశారు. డిజె సౌండ్లు, డప్పుశబ్ధాలు, బాణాసంచా మోతలతో దద్దరిల్లుతున్న మంగళగిరి పట్టణం ఈసారి పట్టం కట్టడం ఖాయం అన్న చందంగా నామినేషన్ దాఖలుకే మంగళగిరిలో మోత పుట్టిస్తున్నారు తెలుగు తమ్ముళ్లు.

## ఎన్నికల వేళ విశాఖ కేంద్రంగా బొత్సా కీలక ప్రకటన..!



విశాఖపట్నం: ఏపీ ఎన్నికల రాజకీయంలో విశాఖ కీలకంగా మారుతోంది. జగన్ ప్రభుత్వం విశాఖ పరిపాలనా రాజధానిగా చెబుతూ వచ్చింది. ఎన్డీఏ కూటమి అమరావతి రాజధానిగా చెబుతోంది.ఇప్పుడు కూటమి పొత్తుల్లో భాగంగా విశాఖ ఎంపీ సీటు నుంచి టీడీపీ పోటీ చేస్తోంది. వైసీపీ నుంచి బొత్సా ఝాన్సీ బరిలోకి దిగారు. ఈ సమయంలో మంత్రి బొత్సా సత్యానారయణ కు విశాఖకు సంబంధించి కీలక ప్రకటన చేసారు. ఎన్నికల వేళ ఈ అంశం చర్చగా మారుతోంది.

**విశాఖ కు మెట్రో :** విశాఖపై ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మంత్రి బొత్సా చెప్పారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశాఖపట్నం చాలా కీలకమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కట్టుబడి ఉన్నామన్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించామని... కొన్ని కారణాలతో ఆలస్యమైందన్నారు. సీఎం జగన్ మాట తప్పని మనిషి అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని బొత్సా చెప్పుకొచ్చారు. విశాఖ మెట్రోను ఎన్నికల తరువాత కార్యరూపం దాల్చేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని కీలక ప్రకటన చేసారు. జగన్ చెప్పిన మాటమీద నిలబడటం కోసం ఎంత కష్టమైనా మాట నిలబెట్టుకుంటారని బొత్సా వివరించారు.

**విశాఖలోనే ప్రమాణ స్వీకారం :** విశాఖ పరిపాలన రాజధానికి సీఎం జగన్ కట్టుబడి ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచిన తరువాత విశాఖలోనే సీఎం ప్రమాణ స్వీకారం ఖచ్చితంగా ఉంటుందని చెప్పారు.

# జూన్ 4 ఫలితాలతో ఏపీలో జరగబోయేదేంటి..!

అమరావతి: ఏపీలో ఎన్నికల సమరం హోరా హోరీగా మారింది. ప్రధాన పార్టీల అధినేతలు ప్రచారం వేగం పెంచారు. నేటి నుంచి నామినేషన్లు ప్రారంభం కావటంతో వ్యూహాలకు పదును పెడుతున్నారు.గెలుపు పైన ప్రధాన పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అటు సర్వేలు ఏపీలో ఎన్నికల ఫలితాల పైన అంచనాలను వెల్లడిస్తున్నాయి. దీంతో..ఏపీలో ఎవరు గెలుస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది. మే 13న ఎన్నికలు, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.



**ప్రతిష్టాత్మక పోరు:** ఏపీ ఎన్నికల్లో గెలుపు పార్టీల అధినేతలకు ప్రతిష్మాత్మకంగా మారుతోంది. ఈ సమయంలో మంత్రి జోగి రమేష్ కీలక వ్యాఖ్యలు చేసారు. జూన్4 తర్వాత టీడీపీ, జనసేన అడ్రస్ గల్లంతు ఖాయమని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గారిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇది ఐదు కోట్ల మంది ప్రజలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఆ బలమైన రాయి కొంచెం కింద కంటికి తగిలి ఉంటే కన్ను పోయేదిన్నారు. అదే కణతకి తగిలి ఉంటే ప్రాణమే పోయేదని చెప్పుకొచ్చారు.

**విచారణలో తేలుతుంది:** ఎవరు దాడి చేశారు..దాడి చేసిన వారి వెనుక ఎవరున్నారు అనేది మొత్తం పోలీసుల విచారణలో బయటకు వస్తుందని వివరించారు. ముందుగానే చంద్రబాబు భుజాలు తడుముకోవడం దేనికని ప్రశ్నించారు. సిద్ధం సభలతో బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతుంటే విషనాగులు కాటువేయాలని చూస్తున్నాయని జోగి రమేష్ పేర్కొన్నారు. పేదల పక్షాన జగనన్న ఉన్నారన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మం గాక నమ్మం అని చెప్తున్నారని ఎద్దేవా చేసారు. చంద్రబాబు పెడనలో నిన్న ఇష్టారీతిన మాట్లాడారని మండిపడ్డారు.

**జూన్ 4న తేలిపోతుంది :** ఈ ఎన్నికల్లో కుప్పంలో నువ్వు ఓడిపోయి, హైదరాబాద్ పారిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ భీమవరం, గాజువాకలు వదిలి, ఇప్పుడు పిఠాపురం ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. పిఠాపురంలో గ్లాసు పగిలిపోతే హైదారాబాద్‌లో షూటింగులు చేసుకుంటారని పేర్కొన్నారు. దమ్ముగా, ధైర్యంగా ఉన్నాం. జగనన్న సైనికుల్లా ఉన్నాం..ఆయన వెంటే నడుస్తామని జోగి రమేష్ స్పష్టం చేసారు. కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్ కల్యాణ్..ఇద్దరూ ఓడిపోయి హైదరాబాద్ పారిపోబోతున్నారని జోగి రమేష్ జోస్యం చెప్పారు.

## వివేకా వ్యక్తిగత జీవితాన్ని బయటపెట్టి తీవ్రంగా అవమానిస్తున్నారు: సునీత



పులివెందుల: మాజీ మంత్రి వివేకానందరెడ్డి 40 ఏళ్లుగా ఈ ప్రాంతానికి సేవ చేశారని ఆయన కుమార్తె సునీత అన్నారు. వివేకాను అత్యంత దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.పులివెందులలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు మద్దతుగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. న్యాయం కోసం తాము పోరాడుతున్నామని.. షర్మిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు."ప్రజలను కదిలిస్తే ప్రతి ఒక్కరి కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. అందరిలోనూ చెప్పుకోలేని బాధ ఎక్కువగా ఉంది. పులివెందుల ప్రజలతో పాటు నేనూ బాధపడుతున్నా. దీన్ని మే 13న జరిగే ఎన్నికలలో ఓట్ల రూపంలో చూపించాల్సిన అవసరముంది. వివేకానందరెడ్డిని దారుణంగా చంపించిన వారిని ఓడించాలి. ఆయన వ్యక్తిగత జీవితాన్ని బయటపెట్టి తీవ్రంగా అవమానిస్తున్నారు. వీటన్నింటికీ ప్రజలే ఓట్ల ద్వారా తీర్పు చెప్పాలి" అని సునీత కోరారు.

## ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి: సుప్రీంకోర్టు

దిల్లీ: ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది.ఈ పిటిషన్‌పై అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫామ్స్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. "కాసర్‌గోడ్‌లో మాక్ ఓటింగ్ జరిగింది. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే భాజపాకు అదనంగా ఓట్లు వచ్చాయి" అని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది."ఇది ఎన్నికల ప్రక్రియ. ఇందులో పవిత్రత అవసరం. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలకు గురి కాకుండా చూసుకోవాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనంతరం పారదర్శక



ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఈసీని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది. ప్రస్తుతం దీనిపై వాదనలు కొనసాగుతున్నాయి. దీనిపై గత మంగళవారం కూడా కోర్టు విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఆ సమయంలో రహస్య బ్యాలెట్ పద్ధతి వల్ల ఎదురయ్యే సమస్యలను ప్రస్తావించిన న్యాయస్థానం పిటిషనర్లపై ఒకింత అసహనం వ్యక్తం చేసింది. విదేశాలతో మన ఓటింగ్ ప్రక్రియను పోల్చి తక్కువ చేయొద్దని సూచించింది.

## ఏపీలో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ

అమరావతి: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్డీఏ కూటమి నేతలు ప్రచారంలో దూకుడు పెంచారు. 3 పార్టీల నేతలు కలిసి పాల్గొన్న సభలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో..ఉమ్మడిగా నిర్వహించే సభలపై ప్రణాళిక రూపొందిస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొంటారని కూటమి నేతలు



చెబుతున్నారు.భాజపా అభ్యర్థులు పోటీ చేస్తున్న అనకాపల్లి, రాజమహేంద్రవరం, కడప లేదా రాజంపేట, మరో నియోజకవర్గంలో ఏర్పాటు చేసే సభల్లో మోదీతో పాటు, తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ పాల్గొంటారని సమాచారం. ఈలోగా వీలైనన్ని సభల్లో ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. ఈనెల 24న రాయలసీమలోని రాజంపేట, రైల్వే కోడూరు సభల్లో ఇద్దరు నేతలు పాల్గొననున్నారు. 19న ఆలూరు, రాయదుర్గం, 20న గూడూరు, సర్వేపల్లి, సత్యవేడు ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొననున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి

- ఎన్నికల ప్రక్రియను ప్రతి ఒక్కరు తెలుసుకొని వ్యవహరించాలి
- ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎన్నికల ప్రక్రియను వివరించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 18 : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా విడుదల చేశారు. నామినేషన్ ప్రక్రియను బాపట్ల పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి గురువారం ప్రారంభించారు. తదుపరి జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి స్పందన సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. పార్లమెంటు, శాసనసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 26వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన, 29న ఉపసంహరణ ప్రక్రియతో పోటీలో ఉండే అభ్యర్థుల పేర్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. మే 13వ తేదీన ఎన్నికలు జరుగుతాయని, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఒకటి, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అభ్యర్థులు ఎవరైనా నామినేషన్ వేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు నామినేషన్ తో పాటు వివరాలతో ధ్రువీకరణలు సమర్పించాల్సి ఉందన్నారు. ఎన్నికల నిబంధనలను రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా



అనుసరించాల్సి ఉందన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామన్నారు. జాతీయస్థాయి గుర్తింపు పొందిన పార్టీలు ఆమ్ ఆద్మీ పార్టీ, బిజెపి, నేషనల్ కాంగ్రెస్ పార్టీ, బి ఎస్ పి, సిపిఎం, నేషనల్ పీపుల్స్ పార్టీలు ఉండగా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పార్టీలు వైసిపి, టిడిపి పార్టీలు ఉన్నాయన్నారు. హోమ్ ఓటింగ్ కొరకు దివ్యాంగులు, 85 సంవత్సరాల దాటిన వారిని గుర్తించి వారి ఇంటిటికీ వెళ్లి దరఖాస్తులను పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. 22వ తేదీలోగా పూర్తి చేసిన దరఖాస్తులను ఆర్ఓలకు అందిస్తే మే నెల మూడు నుంచి 10వ తేదీ లోగా హోమ్ ఓటింగ్ నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే వారికి, అత్యవసర సేవల విభాగంలో ఉండే వారి కొరకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారికి రిటర్నింగ్ అధికారి వద్ద పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటింటికి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుండి స్టాటిక్ సర్వేలెన్స్ టీములు పనిచేయస్తాయని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎక్స్ పెండిచర్ టీమ్ లు మొత్తం కలిపి జిల్లాలో 357 టీమ్ లు పనిచేస్తున్నాయని వివరించారు. ఎంసిఎంసి, సోషల్ మీడియా, వెబ్ క్యాస్టింగ్, ఎక్స్ పెండిచర్ కమిటీ, ఎంసిసి, సి-విజిల్, కమాండ్ కంట్రోల్ రూమ్, సీజర్ మేనేజ్మెంట్ కమిటీ, లిక్కర్ మేనేజ్మెంట్ కమిటీ, గ్రీవెన్స్ కమిటీలు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిఘా ఉంచుతామన్నారు. సి-విజిల్ ద్వారా 374 ఫిర్యాదులు వచ్చాయని, 43 నిమిషాల్లోనే వాటిని పరిష్కరించామని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన (మిగతా 3వ పేజీలో)

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నీరమ్మా... నీరు

ముసిల్దానికి అర్ధరాత్రి దప్పికేసింది. 'నీల్లు... నీల్లు'... ప్రాణం తుదకొచ్చి అంగలార్చింది. పదేళ్ల మనవరాలు పోలికి దిక్కు తెలియలేదు. బంగారమో, వెండో అయితే ఎవరింటి నుంచైనా దేబిరించి తేవచ్చు.నీళ్లెక్కడవి? అందునా రాళ్లమిట్ట అనే ఈ ఊళ్లో. వానలకు ముఖం వాచిన రాయలసీమ వాకిట్లో! 'నీల్లే'... ముసల్ది ఆర్తనాదం చేసింది. మనవరాలికి ఉన్నది ఒక్కతే అవ్వ. అవ్వకు మిగిలింది ఒక్కతే మనవరాలు. మనవరాలు అవ్వ దగ్గరికి వచ్చి నిలబడింది. ముసల్దాని కట్టె బిగుసుకుపోతూ ఉంది. 'తెస్తానుండవ్వా' సత్తు చెంబు తీసుకొని పరిగెత్తింది. ఎక్కడికి? పక్కింటికా? దాపున ఉన్న బావికా? ఎక్కడా నీళ్లు లేవు. ఊరవతల కోనేటికి వెళ్లాలి.ఈ రాత్రి... నిర్మానుష్యదారుల్లో. దాహానికి పిడచగట్టిన బాట వెంట. పోలి పరిగెత్తింది. భయంతో పరిగెత్తింది. దడతో పరిగెత్తింది. దప్పికతో పరిగెత్తింది. కోనేరు వచ్చింది. చీకటి పరదాలు కప్పుకుని ఉన్న నీరు. రాత్రయితే దెయ్యాలు తిరుగుతాయని చెప్పుకునే తావు. నుదుటి మీద చెమటతో పోలి కోనేటి మెట్ల మీద నిలుచుంది. వెళ్లిపోదామా? అవ్వ దప్పికతో ఉందే! ధైర్యం చేసి దిగింది. చెంబు ముంచింది. ఎవరో చేయి పట్టి లాగిన భ్రాంతి. 'ఓలమ్మో'. పోలి నీళ్లలో పడింది. జీవితాన మరలా దప్పికే వేయనంత నీరు తాగుతూ మింగుతూ ఆ చిన్నారి పోలి, పసిపిల్ల పోలి అలా అడుక్కు వెళ్లిపోయింది. రాయలసీమ రచయిత దాదా హయత్ రాసిన 'గుక్కెడు నీళ్లు' కథ ఇది.నీళ్లెప్పుడో తెల్లారి మూడుగంటలకు వస్తాయి. నిద్ర చెడిపోతుంది. పోనీ వచ్చేవి నిండుగా వస్తాయా? రెండు బిందెలు దొరికితే పెన్నిధి. అంత తెల్లవారుజామున మొగుడు లేస్తాడా? పెళ్లామే లేవాలి! దక్కిన నీళ్లను ఇంట్లో మొగుడు సర్దుబాటు చేస్తాడా? పెళ్లామే చేయాలి. అన్నం దగ్గర అందరూ కూచున్నప్పుడు చేయి కడుక్కునే ఉప్పునీళ్ల చెంబు ఒకవైపు, తాగే నీళ్ల చెంబు ఒకవైపు. భూమి బద్దలైపోయినా చెంబులు మారడానికి లేదు. ఆ రోజు ఇంటి పిల్లాడు తాగే నీళ్లతో చేయి కడిగేశాడు పొరపాటున. అంతే! తల్లి భద్రకాళి అయ్యింది. పిల్లాడి వీపు చిట్లగొట్టేసింది. ఆనక వాణ్ణే పట్టుకుని బోరుమని ఏడ్చింది. ఆ కళ్లల్లో వచ్చేన్ని నీళ్లు కుళాయిలో వస్తే ఎంత బాగుండు! బండి నారాయణ స్వామి రాసిన 'నీళ్లు' కథ ఇది.తల్లి 'ఒక బిందె నీళ్లు తేమ్మా' అంటే బిందె పట్టుకుని వెళ్లిన కూతురు సాయంత్రమైనా పత్తా లేదు. వయసొచ్చిన కూతురు. షాదీ చేయాల్సిన కూతురు. అందాక రోజూ నీరు మోసి తేవాల్సిన కూతురు. 'ఈ నీళ్ల బాధ పడలేనమ్మా. నన్ను నీళ్ల కోసం బయటకు పంపని గోషా పెట్టే ఇంట్లో పెళ్లి చెయ్యి' అనడిగిందా కూతురు. నీళ్లున్న చోట గోషా కానీ నీళ్లు లేని చోట ఏం గోషా! కూతురైనా, కోడలైనా నీళ్లకు పోవాల్సిందే. 'నీళ్లు ముందు... మతం తర్వాత తల్లీ!' అందా తల్లి కూతురితో. పాపం ఏమనుకుందో ఆ కూతురు! నీళ్ల బిందె పట్టుకెళ్లి ఆ తర్వాత ఎవరితోనో వెళ్లిపోయింది. ఎవరు తీసుకెళ్లాడో వాడు ఆమె చేత నీళ్లు మోయించకుండా ఉంటాడా? ఏమో! వేంపల్లి షరీఫ్ రాసిన 'పానీ' కథ ఇది.కాళీపట్నం రామారావు 'జీవధార' కథ ప్రఖ్యాతమైనది. అందులో బస్తీ ఆడవాళ్లు సంపన్నుల బంగ్లా ముందు నీళ్ల కోసం నిలువుకాళ్ల కొలువు చేస్తుంటారు. 'వెళ్తారా కుక్కల్ని వదలమంటారా?' అంటుంటారా బంగ్లావాళ్లు. 'మీరు కుక్కల్ని వదిలితే మేము అంతకన్నా పెద్దగా మొరిగి తరిమికొడతాం' అంటారు బస్తీ ఆడవాళ్లు. పాలకుల పుణ్యాన నీళ్లు లేక వారిది కుక్కబతుకైంది మరి. పేదలు తెగబడితే నిలువరించే ఇనుపగేట్లు ఇంకా ఎవరూ కనిపెట్టలేదు. సంపన్నులు తల ఒంచి నీళ్లు ఇవ్వడానికి గేట్లు తెరుస్తారు.పెద్దిభొట్ల సుబ్బరామయ్య 'నీళ్లు' కథ కూడా విఖ్యాతమైనదే. అందులో రాయలసీమ నుంచి విజయవాడకు ఉద్యోగం కోసం వచ్చిన యువకుడు ఎప్పుడు పడితే అప్పుడు నీళ్లు ముంచుకోదగ్గ కూజాను, ఎప్పుడు కావాలంటే అప్పుడు స్నానం చేయదగ్గ కృష్ణ ప్రవాహాన్ని చూసి తబ్బిబ్బవుతాడు. ఎన్ని బకెట్లు కావాలంటే అన్ని బకెట్లు పోసుకోదగ్గ బావి గట్టును అతడు వదలడే! 'మా ఊళ్లో ఇన్ని నీళ్లుంటే ఎంత బాగుండు' అని నీళ్లకు దీనులయ్యే తల్లినీ, చెల్లినీ అతడు తలుచుకు ఏడ్వని రోజు ఉందా?ఇదంతా ఒక బాధైతే దళితులది మరో బాధ. అవును. నీటికి కూడా కులం ఉంటుంది. వారు తాగేందుకు వేరే గ్లాసుంటుంది. ఈ బాధ పడలేక ఇంట్లోనే బావి తవ్వించుకోవాలనుకుంటాడో దళిత లెక్చరరు అనంతపురంలో. కాని బండ పడుతుంది. బతుకులో వర్ణాశ్రమబండ... బావిలో రాతి బండ. కాని ఆగకూడదు. ఆగితే ప్రాణం, ఆత్మాభిమానం మిగలదు. ధైర్యం చేసి బండను తూటాలతో పేలుస్తాడు లెక్చరరు. బండ ముక్కలవుతుంది. గంగ పైకి ఎగజిమ్ముతుంది. నేలమ్మకు అంటరానితనం లేదు. అది ప్రతి బిడ్డకు నీళ్లు కుడుపుతుంది. కొలకలూరి ఇనాక్ 'అస్పృశ్య గంగ' కథ ఇది.నీరు నాగరికత. నీరు సంస్కృతి. నీరు శుభ్రత. నీరు సిరి. నీరు శాంతి. నీరు గాదె. నీరు బోదె. నేల మీదున్న, నింగి మీదున్న నీటిని ఏ జనవాహినైతే కాపాడుకోగలదో దానిదే భవిష్యత్తు. మండు వేసవిలో నిండు కుండను ఇంట ఉంచగలిగేలా చూసేదే మంచి ప్రభుత. ప్రకృతి ఎన్నో సంకేతాలిస్తోంది. సూచనలు చేస్తోంది. నీళ్లింకిన నగరాలను ఆనవాలు పట్టిస్తోంది. నీళ్లు లేకపోతే ఏమవుతుందో సాహిత్యం కన్నీటి తడితో రాసి చూపింది. మేల్కొనడం మన వంతు!

# ప్రశ్నించే గొంతు మేడా శ్రీనివాస్‌ను గెలిపించండి




రాజమండ్రి,ఏప్రియల్ 18 (రాయల్ జర్నలిజం): కొన్ని దశాబ్దాలుగా రాజమహేంద్రవరం నగరంలో పరిశుభ్రమైన తాగునీరుకు , రోడ్లు, డ్రైనేజీలు వంటి ఇతర మౌలిక వసతుల కల్పనలో వెనకబడి ఉందని , ఆ సమస్యలపై చట్టసభల్లో ప్రశ్నించే నేతలు లేకపోవటం ప్రజల దురదృష్టంగా భావించాలన్నారు.స్థానిక నాయకులను మాత్రమే ఈ దఫా ఎన్నికల్లో గెలిపించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపన అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ బలమైన పోటీ యిస్తుందని ఆంధ్రప్రదేశ్లో 15 పార్లమెంట్ స్థానాలకు ,12 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుందని తెలంగాణలో ఐదు ఎంపీ స్థానాలకు పోటీ చేస్తున్నట్లు తెలిపారు స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాజమహేంద్రవరం నగరంలో దశాబ్దాలుగా పాలకవర్గంగా ఉన్నా పాలకులు, ప్రజా ప్రతినిధులు మౌలిక సమస్యలపై మాట్లాడలేని వారు గా మిగిలిపోయారని విమర్శించారు. నగరంలో ఇటీవల విఠలాచార్య సెట్టింగ్ లతో తూ తూ మంత్రపు అభివృద్ధి గా చూపిస్తున్నారని నిజమైన అభివృద్ధి మాత్రం కాలేదన్నారు. అధికారం అడ్డం పెట్టుకుని ఇసుక, భూములను, సహజ వనరులల్లో దోపిడీకి పాల్పడ్డరని ఆయన తీవ్రంగా ఆరోపించారు. చంద్రబాబు, జగన్ పార్టీలు పేపర్ మిల్లు యాజమాన్యం వద్ద ముడుపులు తీసుకుని నగర ప్రజల ఆరోగ్యాలను తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. పరిశుభ్రమైన గోదావరి తాగునీరును నగర ప్రజలకు అందించాలనే లక్ష్యంగా ఆర్పిసి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇదే లక్ష్యంగా నగర ప్రజలకు పరిశుభ్రమైన గోదావరి తాగునీరు అందిస్తామని, గోదావరి నదిలో ఎలాంటి కలుషిత రసాయనాలు కలవకుండా చర్యలు తీసుకుంటామని, రూ . 200 రూపాయలకే వంట గ్యాస్ సరఫరాకు కృషి చేస్తామని, గ్రామీణ, నగర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, రాజమండ్రి కొవ్వూరు ప్రాంతాలను జంట నగరాలుగా అభివృద్ధి చేస్తామని, నగరాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామని, నకిలీ నిత్యావసర సరుకులు పై గట్టి చర్యలు తీసుకుంటామని, రాజమండ్రి నుంచి పురుషోత్తపట్నం వరకు గోదావరి నది వెంబడి హైదరాబాద్ ట్యాంక్ బండ్ కన్నా గొప్ప నిర్మాణం చేస్తామని, ప్రైవేట్ కార్పొరేట్ వైద్యానికి ధీటుగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాలయాల్లో నిబంధనల మేర ఫీజుల వసుళ్ళ కు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని, నగరంలో ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన పౌర సేవలు, నగరంలో ట్రాఫిక్ నియంత్రణ విధానాల అమలు చేస్తామని, గంజాయి మత్తుపదార్థాలు నగరంలో ప్రవేశించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తదితర 20 అంశాలతో ఆయన మ్యానిఫెస్టో ను విడుదల చేశారు చంద్రబాబు, జగన్ పార్టీలకు భజన చేయడం తమ పార్టీ విధానం కాదని, కార్మిక, కర్షక వర్గాల సమస్యల సాధనకు ప్రశ్నించే గొంతుకలుగా మా పార్టీ అండగా నిలుస్తాదన్నారు. స్థానికత నాయకత్వాన్ని బలపరిచే విధంగా, నగర ప్రజల భవిష్యత్ కోసం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా వైసిపి, అంతకుముందు తెలుగుదేశం పార్టీ నగరాభివృద్ధికి ఏం చేసిందని ఆ పార్టీలకు ఓటు వేయాలని , ఎందుకోసం గెలిపించాలని ఆయన ప్రశ్నించారు. రాజమండ్రి నగర సమగ్ర అభివృద్ధికి ఆర్పిసి కట్టుబడి ఉంటుందని ఇచ్చిన మాట ప్రకారం నిజమైన అభివృద్ధిని చేసి చూపిస్తామని తమ పార్టీకి ఒకసారి అవకాశం కల్పించాలని నగర ప్రజలకు మేడా విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20 తేదిన మేడా శ్రీనివాస్ రాజమండ్రి అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థానాలకు పోటి చేస్తున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో అర్పిసి నాయకులు పెండ్యాల కామరాజు, తిరుపతి వెంకట రవి , కాసా రాజు, సిమ్మా దుర్గారావు, డి వి రమణ మూర్తి , కొత్తపల్లి భాస్కర రామం ,ఎం డి హుస్సేన్, దూడ్డే సురేష్, వర్ధనపు శరత్ , దోషి నిషాంత్,గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, కొల్లి సత్యనారాయణ , ఆకుల మణి కాంత్, కొల్లిమళ్ళ లక్ష్మణ్ రావు ,

# మూగజీవులకు త్రాగునీటి వసతి కల్పించండి: డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్



ఏలూరు,ఏప్రియల్ 18 (రాయల్ జర్నలిజం): త్రాగునీటి కోసం మూగజీవులు గ్రామాలలో ఇబ్బంది పడుతున్నాయని జంతువులకు త్రాగునీటి వసతి కల్పించి మూగ జీవులను ఆదుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. గురువారం దుగ్గిరాల గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీచేసి పశువుల త్రాగునీటి వసతి తొట్టెలను పరిశీలించారు. వేసవి తాకిడి ఎక్కువగా ఉండడం, భూగర్భ జలాలు తగ్గడం, గ్రామాలలో చెరువులు నిండుకుండడం, జనాభా పెరుగుదల, వారి అవసరాలు పెరగడం వలన నీటి సమస్య జటిలంగా మారిందని వాటి ప్రభావం మనుషులతో పాటు పశువులపై కూడా పడిందని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన మూగజీవులు ఇబ్బంది పడకుండా గ్రామాలలో పశువులకు త్రాగునీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించడం జరిగిందని. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఉన్న అన్ని త్రాగునీటి తొట్టెలను పునరుద్ధరించి జంతువుల కోసం త్రాగునీటి వసతి కల్పించాలన్న పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జరిచేయడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా దుగ్గిరాల గ్రామం రావడం జరిగిందన్నారు. వేసవి ప్రణాళికలలో భాగంగా చెత్త, ఎండుటాకులు, మురికితో నిండిన పశువుల తొట్టెలను శుభ్రపర్చి నీటితో నింపాలని అన్నారు. లైవ్ స్టాక్ రికార్డు ప్రకారం జిల్లాలో రెండు లక్షల ఆవులు, ఐదు లక్షల గేదలు, ఐదున్నర లక్షల గొర్రెలు, రెండు లక్షల మేకలు ఉన్నాయని గుర్తుచేస్తూ పాడి పశువులు మనజాతి సంపదని, పల్లె సంస్కృతిలో భాగమైన పశువులను సంరక్షించే భాద్యత అందరిదని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లాలో ఉన్న 500 పశువుల త్రాగునీటి తొట్టెలను రెండు రోజులలో పునరుద్ధరించి మూగ జీవులకు త్రాగునీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, డీపీఎం పులి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లాలో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ



భీమవరం,ఏప్రియల్ 18 (రాయల్ జర్నలిజం): (09) నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం స్థానం కోసం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున (ఐ.ఎన్.సి) ఒక నామినేషన్ దాఖలు. గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక్క నామినేషన్ దాఖలు అయిందని, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేటులోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ పార్టీ తరపున అభ్యర్థిగా అత్తిలి మండలం ఆరవల్లి గ్రామ నివాసి సత్తి సూర్యనారాయణ రెడ్డి నరసాపురం పార్లమెంటు స్థానానికి పోటీ చేసేందుకు ఒక్క సెట్ నామినేషన్ పత్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి మరియు నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సుమిత్ కుమార్ కు అందజేయడం జరిగింది.నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ పార్లమెంటరీ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్ లో అన్ని అంశాలను జిల్లా కలెక్టరేటు ఏవో పి.పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ల కూలంకుషంగా పరిశీలించి అనుమతించడం జరిగింది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎలక్షన్ సూపరింటెండెంటు సి. హెచ్. దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసిరావు ఉన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు అయి ఉండలేదని (నిల్) జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ సీతారామ చంద్ర లక్ష్మణ హనుమత్ సహిత దేవాలయం నందు అన్న సమారాధన



భీమవరం,ఏప్రియల్ 18 (రాయల్ జర్నలిజం): శ్రీ రామనవమి సందర్భంగా భీమవరం వన్ టౌన్ లోని, టౌన్ హాల్ రోడ్ లోని, పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో వేంచేసియున్న శ్రీ సీతారామ చంద్ర లక్ష్మణ హనుమత్ సహిత దేవాలయం నందు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్ధరాజు శ్రీనివాసరాజు ప్రారంభించగా, వక్తలు మాట్లాడుతూ శ్రీరామచంద్రుని కళ్యాణం చూచినను, విన్నను సకల పాపములు, బాధలు హరించి విముక్తి పొందుతామని, శ్రీరామ నామ తారక మంత్ర జపంతో సర్వపాపాలు హరిస్తాయని, లోకానికి ఆదర్శప్రాయుడైన శ్రీరాముని అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. ముందుగా శ్రీ దాసాంజనేయ స్వామి పారాయణ బృందం మహిళలు స్వామివారి సన్నిధిలో పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్ధరాజు సూర్య నారాయణరాజు , సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, ప్రసాద రాజు,హనుమంతరావు, చందర్రావు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ కి సెలెక్ట్ అయిన చిట్టిరాజును అభినందించిన మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు



భీమవరం,ఏప్రియల్ 18 (రాయల్ జర్నలిజం): సివిల్స్ ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు కుమారుడు కొయ్యే చిట్టిరాజును భీమవరం మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు అభినందించారు. జాతీయ స్థాయిలో 833వ ర్యాంకు సాధించి సివిల్ సర్వీసెస్ కి సెలెక్ట్ అవడం మన జిల్లాకే గర్వకారణమని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస గుప్తా, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు (బిఎస్ఆర్) అన్నారు. క్లబ్ సభ్యులు కారుమూరి సత్యనారాయణ, కనగర్ల కిషోర్, కోట్ల నాని, మానేపల్లి వెంకన్న బాబు గుండు కిషోర్, సకల కుమార్, మానేపల్లి రవి చిన్నారావు, గాదె నాగేశ్వరావు, హిందూస్తాన్ సుబ్బారావు, కంచర్ల భాస్కరరావు గుప్తా, కురిశెట్టి శ్రీనివాస అప్పారావు, జూలూరి రాజా, బాయ్స్ శ్రీను తదితరులు చిట్టిరాజును సత్కరించి అభినందించారు.

# ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ




భీమవరం,ఏప్రియల్ 18 (రాయల్ జర్నలిజం): భీమవరం నియోజకవర్గ శాసన సభకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కే శ్రీనివాసులు రాజు తెలిపారు. గురువారం తన ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి నేరుగా గానీ ప్రతిపాది తోగానీ నేటి నుంచి 25వ తేదీ గురువారం వరకు నామినేషన్లు దాఖలు చేయకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కాకుండా ఏ రోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల లోపు భీమవరం మున్సిపల్ కార్యక్రమంలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ కు గానీ నామినేషన్లు అందించవచ్చునని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల పత్రలను పొందవచ్చునని, ఈనెల 26న ఉదయం 11 గంటల నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, ఏదైనా అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ సందర్భంలో ఫారం -5 ద్వారా అభ్యర్థి రాత పూర్వకంగా ఉపసంహరించుకోవచ్చునని, అనంతరం అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.


# వర్మ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



- రాగద్వేషాలను పక్కకి పెట్టి కూటమి అభ్యర్థిని గెలిపించాలి
- వర్మ గెలుపుతోనే కోనా అహంకారానికి స్వస్తి
- ప్రజలకు పిలుపునిచ్చిన అన్నం సతీష్ ప్రభాకర్

రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 18 : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంకీర్ణ కూటమి పార్టీల నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికలు జరగకుండా అడ్డుపడి, మున్సిపల్ కమిషనర్ ద్వారా ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటూ, బిల్డింగ్ ప్లాన్లు, ప్రొసీడింగ్స్ విషయంలోను ఎమ్మెల్యే కోన రఘుపతి అనేక అవకతవకలకు పాల్పడిన విషయం బాపట్ల ప్రజానీకానికి తెలుసన్నారు. ఎమ్మెల్యేగా బాపట్ల మున్సిపాలిటీ అభివృద్ధి చెందకుండా అడ్డు పడ్డారని నరేంద్ర వర్మ విమర్శించారు. గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రజలను దూరం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలకు గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని దూరం చేసి ఈ వైసీపి ప్రభుత్వం పేదల పొట్టకొడుతోందని మండిపడ్డారు. యథాతథంగా మున్సిపల్ ఎన్నికలను జరిపించి అభివృద్ధి చేస్తామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ విషయంలో గత తొమ్మిది దఫాలుగా చైర్మన్ పదవిని కాపులకు కేటాయించడం జరిగిందని ఆ సాంప్రదాయాన్ని తెలుగుదేశం కొనసాగిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. తాగు నీరు, సాగు నీరు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల్ని నివారించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎమ్మెల్సీగా అన్నం సతీష్ తన పదవీకాలంలో ప్రజలకు తాగునీరు, సాగు నీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని నరేంద్ర వర్మ కొనియాడారు. స్థానిక ప్రజల, నాయకుల అభిప్రాయ సేకరణతోనే వారికి అనుగుణమైన విలీన ప్రక్రియపై తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని విలీన గ్రామాల ప్రజలకు భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీ, జనసేన, టీడీపీల కలయికతో బాపట్ల నియోజకవర్గం నుండి కోనరఘుపతిని గౌరవంగా ఇంటికి సాగనంపుతామన్నారు. తనకు, వేగేశన నరేంద్ర వర్మకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదన్నారు, పాతికేళ్లుగా మేమిద్దరూ మంచి మిత్రులం, పదిహేనేళ్లుగా వ్యాపార భాగస్వాములుగా కలిసి పని చేశామన్నారు. జనంలో వచ్చే అపోహలను, నరేంద్ర వర్మని గెలిపించి ఫుల్ స్టాఫ్ పెడతాన్నారు. తాను రెండు సార్లు బాపట్ల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సంగతిని గుర్తు చేస్తూ మూడోసారి తన మిత్రుడు వేగేశన నరేంద్ర వర్మని ఎమ్మెల్యేగా గెలిపించి తనకు గొప్ప బహుమతిగా ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. రైతులకు సాగు నీరు విషయంలో తన సొంతపార్టీకి చెందిన నీటి పారుదల శాఖామంత్రిని ఘెరావ్ చేసి రైతుల పక్షపాతిగా రైతుల పక్షాన నిలిచిన సందర్భాన్ని ఆయన మరోసారి గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధులందరూ ప్రజల పక్షాన నిలబడాలన్నారు. నరేంద్ర వర్మ మంచి మనసున్న వ్యక్తే కాదు, మంచి వ్యక్తిత్వం గల సమాజసేవకుడని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మూడు పార్టీల, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాలన్నారు. రానున్నది సంకీర్ణ ప్రభుత్వమే గెలించేంతవరకే కాదు, గెలిచాక కూడా మూడు పార్టీలు ఉమ్మడి గా పనిచేస్తామన్నారు. బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశానికి చాలా బలమైన క్యాడర్ ఉందని కార్యకర్తలందరూ కలిసి పనిచేద్దామని తన పాత సైన్యాన్ని కోరారు. గడచిన నాలుగు సార్వత్రిక ఎన్నికల్లో రెండు సార్లు కాంగ్రెస్, రెండు సార్లు వైసీపి బాపట్ల అసెంబ్లీ స్థానాన్ని కైవశం చేసుకుందని వరుసగా ఒకే పార్టీకి అధికారం ఇస్తే నియంతృత్వ పాలనకు దారితీస్తుందన్నారు, ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్డిఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మని గెలిపించుకోవాలన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వ పాలనను, వైసీపి పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. బాపట్ల రాజకీయ చరిత్రను తిరగరాసే అవకాశం వచ్చిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. తాగు నీరు విషయంలో విపరీతమైన నీటి ఎద్దడి ఉందని ఈ ప్రభుత్వం బాపట్ల మున్సిపాలిటీలో మూడురోజులకొక సారి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి లో ఉండన్నారు. వైసీపీ పాలనలోని లోపాలను ఈ సందర్భంగా ఎత్తి చూపారు, సాగు నీటి విషయంలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతుంటే? ప్రత్యామ్నాయాలైన చేపలు చెరువులు, ఇసుక అమ్ముకోవడాలు లాంటి విషయాలపై దృష్టి సారించమని రైతులకు వైసీపి ప్రజాప్రతినిధులు సలహాలివ్వడం అనేది రైతుల పట్ల చిన్న చూపు చూడటమే అని మండి పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తే, స్థానిక సమస్యలు కౌన్సిలర్లు, వార్డు మెంబర్ల ద్వారా చైర్మన్ దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కారణమవుతుందన్నారు. అలా కాకుండా వైసీపి ఎన్నికలు జరగకుండా కోర్టులో తమ వారితోనే కేసులు వేయించి ఎన్నికలను జరగకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్నారని విమర్శించారు. జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మూడు పార్టీల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యానాధులను జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారు



రాయల్ జర్నలిజం ( ప్రత్తిపాడు ) ఏప్రిల్ 18 : యానాధులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నివిధాలుగా వంచించారని యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ విమర్శించారు. రేటూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యానాది కాలనీలో పర్యటించి యానాది కుటుంబాలను గురువారం శంకర్ ప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం ద్వారా పూర్తి న్యాయం చేపిస్తానని, ఇల్లు, ఇళ్ల స్టలాలు, రుణాలు, ఆధార్, రేషన్ కార్డ్ లు ఇప్పిస్తానని, యానాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిఎం జగన్ యానాది కార్పొరేషన్ ను ఏర్పాటు, ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్ పదవులను కేటాయించడంలో మోసం చేశారన్నారు. రుణాలు, ఇతర నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా, ఇల్లు, ఇళ్ల స్థలాలు లాంటివి యానాదులకు అందించలేధన్నారు. యానాది ప్రజల ఓట్లతో గెలిచి, యానాదులను కేవలం ఓట్ బ్యాంక్ గానే ఇప్పటివరకు చూస్తున్నారని ఆయన అన్నారు. కాబట్టి, యానాది ప్రజలు టీడీపీ కి తమ మద్దతు ను తెలిపి ప్రతిపాడు ఎమ్మెల్యే గా మాజీ జిల్లా కలెక్టర్ బూర్ల రామాంజనేయులు ని, గుంటూరు ఎంపి గా పెమ్మసాని చంద్రశేఖర్ రావు కి ఓట్లు వేసి, నారా చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా యానాది కార్పొరేషన్ ను, యానాదుల అభివృద్ధిని సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గేరా రమేష్, చామర్తి కృష్ణ, శ్రీను, తలుపులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం



రాయల్ జర్నలిజం (రాయచోటి ) ఏప్రిల్ 18 : అబ్బవరం గ్రామపంచాయతీ పరిధి లోని దిగువ అబ్బవరం హరిజనవాడ, ఇందుకూరు పల్లె, అబ్బవరం, మున్సిపాలిటీ పరిధిలోని ఆవుల ఆవుల వాళ్ళ పల్లె, మాసాపేట రెడ్డివారిపల్లె లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్. అల్లా బకష్ వెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి, రాష్ట్రానికి గతంలో అందించిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే అభివృద్ధి, సంక్షేమం గురించి వివరిస్తూ గురువారం ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన తొమ్మిది గ్యారెంటీ ల గురించి తెలియజేశారు. మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు. రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ. రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర. మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు రాష్ట్ర ద్వారా 2.25 లక్షలు ఉద్యోగాలు. పది సంవత్సరాలు గ్యారెంటీ ప్రత్యేక హెూదా. ఉపాధి హామీ కూలికి రోజుకు కనీసం 400 రూపాయలు వేతనం. ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇళ్ళు. వృద్ధులకు, వితంతువులకు400 రూపాయలు పెన్షన్. వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య కల్పిస్తామని ఆయన అన్నారు. హస్తం గుర్తుకే ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు మంజునాథ, డి సి సి జనర్ సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, రాయచోటి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపయ్యతో భేటీ అయిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) ఏప్రిల్ 18 : లక్కిరెడ్డిపల్లి మండలం కున్నుతల గ్రామం గురవయ్య గారి పల్లెలో పాపయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో పలువురు నాయకులు కార్యకర్తలతో రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు తర్వాత ఆయనను పూలదండతో సత్కరించి వారి పూర్తి మద్దతుని తెలియజేశారు.. అనంతరం పలు వైసీపీ కుటుంబాలు రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఆయన కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ ముఖ్య నాయకులు.. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ













రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 18 : బాపట్ల నియోజకవర్గం లో ఎన్నికల వేడి మొదలయింది. గురువారం పలు పార్టీల శాసనసభ స్థానం అభ్యర్థులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో తమ నామినేషన్లను దాఖలు పరిచారు. వీరిలో వైసిపి అభ్యర్థులుగా కోనా రఘుపతి మరియు ఆయన సతీమణి కోనా రమాదేవి తమ నామినేషన్ పత్రాలను జాయింట్ కలక్టర్ శ్రీధర్ కు అందజేశారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా కటికల భాగ్య రావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరపున దేవరకొండ రాజేశ్వర రావు, బహుజన సమాజ్ పార్టీ తరపున గుడే రాజారావు మరియు మరొక స్వతంత్ర అభ్యర్థిగా దోనేపతి శాలినిలు తమ నామినేషన్లను దాఖలు చేశారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి తొలిరోజు ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కట్టంపూడి విజయ కుమార్ నామినేషన్ వేయగా, నవతరం పార్టీ నుంచి నల్లమల్ల తిరుపతిరావు లు నామినేషన్ దాఖలు చేశారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కింద ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, వాలంటీర్లపై చర్యలు తీసుకున్నామన్నారు. నామినేషన్ ప్రక్రియ నుంచి ప్రతి ఒక్క అభ్యర్థి, రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఆర్వోల వద్ద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డిఎస్పి స్థాయి అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించామన్నారు. ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించాలంటే ముందుగానే సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించినా, అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్, ఇతర వస్తువులు కలిగి ఉండటం, రవాణా చేస్తున్నా సి-విజిల్, కమాండ్ కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలన్నారు. సమస్యాత్మక గ్రామాలలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బీఎస్ఎఫ్ దళాలతో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని ఎస్పీ చెప్పారు. చెడు నడత కలిగిన వారు, పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఇప్పటికే సెక్షన్ 110 (%వ) జతీూజ% ప్రకారం 793 మందిని బైండోవర్ చేశామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 8,819 మందిని బైండోవర్ చేశామన్నారు. ఆయుధాలను ప్రదర్శిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మొత్తం 137 లైసెన్స్ కలిగిన తుపాకులు ఉన్నాయని, వాటిలో 98 తుపాకులను స్వాధీనం చేసుకోగా, మిగిలిన 39 తుపాకులు బ్యాంకింగ్ సంబంధిత కార్యకలాపాల కొరకు సెక్యూరిటీ సిబ్బంది వద్ద ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 12 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని, ఎస్ ఎస్ టి బృందాలు విధులు నిర్వహిస్తాయన్నారు. 18 ఎస్ ఎస్ టి బృందాలలో 162 మంది సిబ్బంది 24 గంటల పాటు వివిధ ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి నగదు, మద్యం, బంగారు, వెండి ఆభరణాలు, వాహనాలను వివిధ కేసులలో సీజ్ చేశామని, వీటి విలువ మొత్తం రూ.3.17 కోట్లు ఉంటుందన్నారు. 2019వ సంవత్సరం ఎన్నికలతో పోలిస్తే ఐదు రెట్లు అధికమన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో బాపట్లకు సిని స్టూడియో



రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 18 : బాపట్ల కు నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత గతంలో ఏ నాయకుడికి లేదని, కేవలం అది కోనా రఘుపతి కే సాధ్యం అయిందని ప్రముఖ చలనచిత్ర రచయిత కోన వెంకట్ అన్నారు. గురువారం స్థానిక కోనా చాంబర్స్ లో కోనా వెంకట్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల కు అభివృద్ధిని రుచి చూపించిన గొప్ప నాయకుడు కోనా రఘుపతి అని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఎన్నికల హామీలను 80 శాతం నెరవేర్చగలిగారని, దేశంలో ఇంతటి గొప్ప నాయకుడు కేవలం జగన్ మోహన్ రెడ్డే అన్నారు. అతి త్వరలో బాపట్ల కు 50 ఎకరాల్లో సినిమా స్టూడియో నిర్మించబోతున్నామని, తద్వారా బాపట్ల లో ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చన్నారు. ఆనాడు కోనా ప్రభాకర రావు నాయకత్వం లో గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఇప్పుడు కోనా రఘుపతి తన తండ్రి కోనా ప్రభాకర రావు నాయకత్వాన్ని మించి అభివృద్దే ధ్యేయంగా ఈ 5 సంవత్సరాల పాలన అందించారన్నారు. రఘుపతి తరపున ఎన్నికల ప్రచారానికి వెళితే ప్రజలు తమ పై చూపించే అభిమానం చూస్తుంటే కోనా రఘుపతి వారికి ఎంత దగ్గర అయ్యారో అర్థం అవుతుందన్నారు.

# పెట్టుబడి స్వల్పం.. ఆదాయం ఘనం



పెర్కిట్(ఆర్మూర్): డిమాండ్, సప్లయి అనే ఆర్థిక సూత్రాన్ని తమకు అన్వయించుకుని పంటలను సాగు చేస్తూ లాభాలను గడిస్తున్నారు మార్కెట్‌పై పట్టు ఉన్న రైతులు. తక్కువ పెట్టుబడితో స్వల్ప కాలంలో కొత్తిమీర పంటను సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు ఆర్మూర్ మండలం అంకాపూర్‌కు గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు కొమ్ముల సాయారెడ్డి. తనకున్న 13 ఎకరాల్లో వరి, పసుపు, మొక్కజొన్న, ఎర్రజొన్న పంటలను సాగు చేస్తున్నారు. అలాగే రెండు ఎకరాల్లో అర ఎకరం చొప్పున నాలుగు విడతలుగా కొత్తిమీరను సాగు చేస్తున్నారు. రంజాన్ మాసంలో కొత్తిమీరకు డిమాండ్ ఉండడంతో గత జనవరి నెల మొదటి వారంలో అర ఎకరంలో కొత్తిమీరను సాగు చేసి 45 నుంచి 50 రోజుల్లో సుమారు రూ.45 వేలు అర్జించారు. పంటకు డిమాండు ఉండడంతో వ్యాపా రులే వ్యవసాయ క్షేత్రానికి వచ్చి టోకున ఖరీదు చేసి తీసుకెళ్తున్నారు.

**డిమాండ్‌కు అనుగుణంగా..**

పెళ్లిళ్ల సీజన్, రంజాన్ మాసం కావడంతో కొత్తిమీరకు డిమాండ్ ఏర్పడింది. ఈ విషయం ముందే పసిగట్టిన రైతు సాయారెడ్డి రెండు ఎకరాల్లో నాలుగు విడతలు కొత్తిమీర సాగును చేపట్టారు. రంజాన్ మాసానికి అందడానికి జనవరి నెలలో మొదటి దఫాగా విత్తనాలను విత్తుకున్నాడు. జనవరి చివరి వారంలో రెండో దఫాగా కొత్తిమీర సాగు చేపట్టాడు. మార్చి మూడో వారంలో పంట చేతికి వచ్చింది. అలాగే ఫిబ్రవరి 10న మళ్లీ మార్చి 1న మూడు, నాలుగు దఫాలుగా కొత్తిమీర విత్తనాలను విత్తుకున్నాడు. కొద్ది రోజుల్లో పంట చేతికి వస్తుంది.

**తక్కువ పెట్టుబడి..**

కేవలం 45 రోజుల స్వల్ప కాల పంట అయిన కొత్తిమీర సాగుకు పెట్టుబడి అంతంత మాత్రమే అవుతుంది. ఒక ఎకరంలో విత్తనాలకు రూ.7 వేలు, సస్యరక్షణ, ఎరువులకు రూ. 13 వేలు అయ్యాయి. పెట్టుబడి పోగా రైతుకు ఎకరానికి రూ.70 వేలు గిట్టుబాటు అయింది.

# గాజాలో ఊచకోతకు అదానీ డ్రోన్లు

న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన అనుంగు మిత్రుడైన అదానీ కోసం దేశ ప్రతిష్టను పణంగా పెట్టింది. గాజాలో వేలాది మంది పాలస్తీనీయుల ఊచకోతకు ఉపయోగిస్తున్న డ్రోన్లలో చాలా వరకు అదానీ కంపెనీ సప్లై చేస్తున్నవేనని ది వైర్, అదానీ వాచ్‌తో సహా పలు మీడియా సంస్థలు ఆధారాలతో సహా వెల్లడించాయి. దేశ ప్రతిష్టతో బాటు జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న కీలకమైన ఈ వార్తా కథనాలపై కేంద్ర రక్షణ శాఖ కానీ, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కానీ, విదేశాంగ శాఖ కానీ ఇంతవరకు స్పందించలేదు. ఇజ్రాయిల్‌కు జర్మనీ ఆయుధాలు సరఫరా చేస్తున్నందుకు గాజాలో రక్తపాతంతో ఆ దేశానికి సంబంధముందని, కాబట్టి జర్మనీని యుద్ధ నేరస్థురాలిగా ప్రకటించాలని నికరాగ్వా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు లాగింది. ఇజ్రాయిల్‌కు ఆయుధాలు అందజేస్తున్న అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలపుతున్నారు. ఇజ్రాయిల్ గత ఆరున్నర మాసాల్లో 34 వేల మంది పాలస్తీనీయులను ఊచకోత కోసింది. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే. ఇజ్రాయిల్ దాష్టీకాలపై అంతర్జాతీయంగా ఆగ్రహావేశాలు వ్యక్తమైన తరువాత కూడా అదానీ డ్రోన్ల సరఫరా ఆగలేదు. బొగ్గు మైనింగ్ కాంట్రాక్టులకు సంబంధించి అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఇజ్రాయిలీ ఆయుధ తయారీ సంస్థ ఎల్‌బిట్ సిస్టమ్స్‌తో కలసి 2018లో హైదరాబాద్ సమీపంలో అదానీ ఎయిరో స్పేస్ పార్కులో 15 మిలియన్ డాలర్లతో జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేశాయి. రెండేళ్ల తరువాత అంటే 2020 ఫిబ్రవరి6న అదానీ డిఫెన్స్ ఎయిరో స్పేస్, ఎల్‌బిట్ సిస్టమ్స్‌తో కలసి ప్రైవేట్ మానవ రహిత యుద్ధ విమానాల (యుఎవి) తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. ఇక్కడ తయారైన హెర్మ్స్ 900 డ్రోన్లు (వీటిని దృష్టి-10 అని కూడా పిలుస్తారు), యుఎవిలను అదానీ కంపెనీ ఇజ్రాయిల్‌కు సప్లై చేస్తోంది. ఇప్పటివరకు 20కి పైగా యుఎవిలను, డ్రోన్లను అందించింది. ఇజ్రాయిల్‌కు అదాని డ్రోన్లు సప్లయి గురించి హిందుస్థాన్ టైమ్స్ పత్రిక జనవరిలో ఒక ప్రత్యేక వార్తా కథనాన్ని ప్రచురించింది. అదానీ గ్రూపు దీనిపై స్పందిస్తూ ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, యుఎవిలు సప్లయి చేసిన మాట నిజమే. అయితే ఇవి యుద్ధేతర అవసరాల కోసం పంపినవేనని వివరణ ఇచ్చింది. గత ఫిబ్రవరిలో దివైర్‌తో సహా దేశ విదేశాల్లోని వివిధ మీడియా సంస్థలు వరుసగా కొన్ని కథనాలను ప్రచురించాయి. తాజాగా ది వైర్ రాసిన కథనంలో భారత్ ఐరాస తీర్మానాల విషయంలో వేసిన కుప్పిగంతులకు, అదానీ డ్రోన్లకు ఉన్న లింక్‌ను గురించి బయటపెట్టింది. గాజాలోకాల్పుల విరమణ పాటించాలని కోరుతూ




2023 డిసెంబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసిన భారత్, ఈ నెల5న ఐరాస మానవహక్కుల సంస్థ (యుఎన్‌హెచ్‌ఆర్‌సి)లో అదే విధమైన తీర్మానం ఓటింగ్‌కు వచ్చినప్పుడు గైర్హాజరైంది. భారత్ వైఖరిలో ఈ మార్పుకు అమెరికా ఒత్తిడితో బాటు, అదానీ డ్రోన్ల సప్లయి కూడా ఒక ముఖ్య కారణమని ఆ కథనం వెల్లడించింది. ఆ తీర్మానం కాల్పుల విరమణ పాటించాలని కోరడంతో బాటు ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరాపై నిషేధం విధించాలని కూడా డిమాండ్ చేస్తున్నది. హిందుస్తాన్ టైమ్స్ ఈ ఏడాది జనవరిలోనే ఇందుకు సంబంధించిన ఒక వార్తా కథనాన్ని ప్రచురించింది. అదానీ, ఇజ్రాయిల్ కంపెనీల జాయింట్ వెంచర్, రక్షణ పరికరాల తయారీలో విదేశీ పెట్టుబడులకు సంబంధించి ఎలాంటి ఆటంకం లేకుండా చూడడం కోసం మోడీ ప్రభుత్వం అంతకు ముందే ఒక కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఆ విధానం ప్రకారం ఆటోమెటిక్ రూట్‌లో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)ని అనుమతిస్తున్నది. కేస్ బై కేస్ ప్రాతిపదికపై వంద శాతం క్లైమేట్ రంగాన్ని ప్రధానంగా విదేశీ ఉత్పత్తిదారులకు, వ్యూహాత్మక భాగస్వాములుగా అనుమతిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయిల్‌కు అదానీ డ్రోన్ల ఎగుమతికి కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వశాఖ అధీనంలోని డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) లైసెన్సు ఇచ్చింది. డ్రోన్లు, యుఎవిలే కాదు, టవర్ అసాల్ట్ రైఫిల్, అసాల్ట్ రైఫిల్ ఎక్స్95, గెలీల్ స్నిప్పర్ రైఫిల్, నెగెవ్ లైట్ మెషిన్ గన్స్, యుజి సబ్‌మెషినరీ గన్స్ వంటివి ఇజ్రాయిలీ కంపెనీతో కలసి అదాని ఏరో స్పేస్ ఉత్పత్తి చేస్తోంది. ఈ డ్రోన్లను, మానవ రహిత యుద్ధ విమానాలను, ఆయుధాలను భారత సాయుధ బలగాల్లో ప్రవేశపెట్టేందుకు కూడా అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ రంగంలోని డిఆర్‌డిఓ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వంటి ప్రఖ్యాత సంస్థలను నిర్వీర్యం చేసి అదాని ఏరోస్పేస్‌కు ఆర్డర్లు ఇవ్వడం దేశ భద్రతకు మంచిది కాదని రక్షణ రంగ నిపుణులు పలువురు హెచ్చరిస్తున్నారు.

# గంజాయి మిల్క్‌షేక్!.. మత్తు ముఠాల నయా దందా



హైదరాబాద్: గంజాయి విక్రేతలు కొత్త పంథా అనుసరిస్తున్నారు. హ్యాష్ ఆయిల్.. చాక్లెట్లుగా మార్చి విక్రయించడం పాత ట్రెండు. ఇప్పుడు గంజాయిని పొడిగా చేసి విక్రయిస్తున్నారు. టీఎస్ న్యాబ్‌తో పాటు ఎస్‌వోటీ, టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక విభాగాలు హైదరాబాద్ నగరంలో ఎప్పటికప్పుడు మత్తు ముఠాల ఆటకట్టిస్తున్నాయి. వాటి బారి నుంచి తప్పించుకునేందుకు స్మగ్లర్లు కొత్తదారుల్లో నగరానికి గంజాయి తీసుకొస్తున్నారు. తాజాగా జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక కిరాణా దుకాణంలో సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు గంజాయి పొడిని స్వాధీనం చేసుకున్నారు. ఈ పొడిని పాలల్లో కలిపి తాగుతారని ఆ దుకాణం యజమాని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఐస్‌క్రీమ్‌లపై హ్యాష్ ఆయిల్ చల్లి విక్రయిస్తున్నారు. ఇటీవలి కాలంలో బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి గంజాయి చాక్లెట్లు నగరంలోకి ఎక్కువగా వస్తున్నాయి. వీటిపై నిఘా పెరగడంతో పొడిగా మార్చి.. వేర్వేరు పేర్లతో అమ్ముతున్నారని పోలీసులు చెబుతున్నారు.

# ఉన్మాది అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో అమరావతే ఉదాహరణ: పెమ్మసాని

గుంటూరు: ఏపీ రాజధాని అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని సీఎం జగన్ అబద్ధాలు చెప్పారని, ఐదేళ్లలో ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని తెదేపా గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అమరావతిపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. రాజధాని అభివృద్ధికి గత ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను జగన్ ధ్వంసం చేశారని, 125 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కంపెనీలు ఇక్కడికి వస్తే వాటిని అడ్డుకున్నారని విమర్శించారు. "రాజధాని అమరావతిలో జరిగిన విధ్వంసం చూస్తుంటే ఆవేదన కలుగుతోంది. రాజధాని కోసం 20వేల మంది సన్న చిన్న కారు రైతులు భూములు ఇచ్చారు. అభివృద్ధి కోసం ఖర్చు చేసిన రూ.10వేల కోట్లు వృథా అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఆర్ 5 జోన్ పేరిట అభివృద్ధి కారిడార్ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారు. బయటి ప్రాంతాల ప్రజలకు ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారు. రాజధాని నిర్మాణం జరిగితే ఉపాధి లభించేది. కానీ, 10 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు.



అంబేడ్కర్ స్మృతి వనం కోసం కేటాయించిన ప్రాంతాన్ని నాశనం చేసి.. మరో చోట విగ్రహం ఏర్పాటు చేశారు. ఒక ఉన్మాది అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో అమరావతి ప్రత్యక్ష ఉదాహరణ"అని పెమ్మసాని అన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ వై విజయభాస్కర్

## పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులై రమేష్ కుమార్ రెడ్డి

రాయల్ జర్నలిజం( లక్కిరెడ్డిపల్లి ) ఏప్రిల్18 : పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులై రమేష్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ కో చైర్మన్ వై విజయభాస్కర్, కమిటీ సభ్యులు,మహమ్మద్ రఫీ, పఠాన్ సదుల్లా ఖాన్, విశ్రాంత ఎంఈఓ సెల్వరాజ్. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి విజయానికి మనమందరం కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాజిల్, ముసాబ్, రెడ్డి బాబు, సలీం, ఉమర్, దేవదాసు,మున్నాభాష, సంతోష్,




రాయుడు,మహమ్మద్ అలీ, కార్తీక్, కియాఫత్, అల్లి, మొదలగువారు పాల్గొన్నారు.

# ఆ ప్రాంతంలో టీడీపీ పట్టు సడలుతోందా..?

అమరావతి : 2014, 2019 ,2024 ఎన్నికలలో భాగంగా వైసిపి అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేయబోతున్నారు. అందులో భాగంగా 175 నియోజకవర్గాలకు 25 పార్లమెంట్ నియోజకవర్గం కూడా అభ్యర్థులను ఖరారు చేశారు. వైయస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి మేమంతా సిద్ధం అనే బస్సు యాత్రను మొదలుపెట్టి ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలను చుట్టేస్తున్నారు సీఎం జగన్. దీంతో రోజురోజుకి వైసిపి ఆదరణ పెరుగుతోందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ బస్సు యాత్ర ఈరోజుకి 17వ రోజుకి చేరినట్లు తెలుస్తోంది. అయితే అనూహ్యంగా కోస్తాలోని కనీవిని ఎరుగని రీతిలో సైతం మద్దతు వస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రకాశం జిల్లాలో యాత్ర పూర్తి చేసుకున్నటువంటి జగన్ విజయవాడలో అడుగుపెట్టగానే నిలువెత్తున జన సమూహంతో నిండిపోతోంది.. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా చేసిన పాదయాత్రను సైతం గుర్తుచేసేలా కనిపిస్తోంది. ముఖ్యంగా సీఎం జగన్ ప్రజల్లో కనిపించగానే జనంలో మాటలలో చెప్పలేని ఉత్సాహం కనిపిస్తున్నట్లుగా అక్కడ నేతలు తెలియజేస్తున్నారు.. అసలు ఇంతటి ప్రజాధరణ వైసిపిని అసలు ఊహించలేదని వార్తలు కూడా వినిపిస్తున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో పూర్తిచేసుకుని తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించారు జగన్. ముఖ్యంగా గుంటూరు, కృష్ణ, కుభయగోదావరి జిల్లాలలో పాటు విశాఖపట్నం జిల్లా పైన కూటమి చాలా ఆశలు పెట్టుకుంది.. అయితే ఇక్కడ వైసిపి ఆదరణకు వచ్చిన విషయాన్ని గమనిస్తే కూటమి అంచనా అసలు అందుకోలేకపోతోందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. జగన్ వెంట వస్తున్న జనాన్ని చూసి కూటమి కచ్చితంగా షాక్ గురయ్యాలా కనిపిస్తోంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లా వరకు జగన్యాత్ర బాగానే కొనసాగింది. కానీ ఇప్పుడు అంతకంటే ఎక్కువగా జనం రావడంతో కూటమినేతలలో భయం కనపడుతోందని వార్తలు వినిపిస్తున్నాయి. సీఎం జగన్ కు ప్రజాదరణ పోటీగా తామేమి తక్కువ కాదని నిరూపించుకోవడానికి కూటమి కూడా పోటీ పడుతోంది. అలాగే ఉభయగోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్ వల్ల రాజకీయ ఉపయోగం ఉంటుందని టిడిపి ఆశించినప్పటికీ.. ఇప్పుడు జగన్ యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి కూటమిలో నిరుత్సాహం మొదలైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.. అలాగే కూటమే తమ కొంప కోస్తాలో ముంచేలా కనిపిస్తోందని భావన టిడిపిలో నెమ్మది నెమ్మదిగా బలపడుతోంది.

# 20న షర్మిల నామినేషన్

పులివెందుల : కడపలో ఈ నెల 20వ తేదీన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా షర్మిల నామినేషన్ దాఖలు చేస్తారని వివేకా కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత, పిసిసి మీడియా చైర్మన్ ఎన్ తులసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వివేకా చివరి కోరిక షర్మిలను ఎంపిగా చూడమేనని పేర్కొన్నారు. పులివెందులలోని వివేకా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం వారు మాట్లాడారు. పులివెందుల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, విమర్శించారు. ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయంలోనే కడప జిల్లా అభివృద్ధి జరిగిందన్నారు. కడపకు రిమ్స్ మెడికల్ కళాశాల, యోగి వేమన యూనివర్సిటీ, ప్రాజెక్టు నిర్మాణలు, పులివెందుల సంబంధించి త్రిపుల్‌ఐటి, జెఎన్‌టియు కళాశాల, ఐజి కార్లు, నాలుగు రోడ్ల విస్తరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఆదరణ ఉందన్నారు. వైఎస్‌ఆర్ మరణించే రెండుమూడు రోజుల కిందట కూడా రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పేవారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం దుష్టచతురాష్టత పాలన నడుస్తోందని, ఈ పాలనకు చరమగీతం పాడాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన అబద్ధాల పాలనని, రూ.మూడు లక్షల



కోట్ల అప్పు భారాన్ని ఈ రోజు రాష్ట్రంపై ఉంచారని తెలిపారు. చుట్టుపక్కల రాష్ట్రాలలో ఎక్కడా లేని ధరలూ మన రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు, బిజెపికి వత్తాసు పలుకుతున్నాయని, ప్రత్యేక హొదా గురించి మాట్లాడలేని స్థితిలో ఈ పార్టీలు ఉన్నాయని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని, రెండు మూడు రోజుల్లోనే పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే ఇంటింటి ప్రచార కార్యక్రమమూ ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో నాయకులు ఎన్ శివప్రకాష్‌రెడ్డి, వేలూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# భారత్‌లో సోలార్ సొల్యూషన్స్ అందిస్తున్న నం.1 కంపెనీ



అమరావతి : ప్రపంచ దిగ్గజ సంస్థ యాపిల్ భారత్‌లో సోలార్ సొల్యూషన్స్ అందించేందుకు పునరుత్పాదక ఇంధన సంస్థ క్లీన్‌మాక్స్‌తో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సంయుక్త సంస్థ భారతదేశంలోని ఆరు పారిశ్రామిక ప్రదేశాల్లో 14.4 మెగావాట్ల సోలార్ రూఫ్‌టాప్‌లను అమర్చింది. తాజాగా రెండు కంపెనీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్‌లతో 2.07 లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఇండియాలో యాపిల్ తన కార్పొరేట్ కార్యకలాపాలను పెంపొందించుకునేందుకు ఈ భాగస్వామ్యం ఎంతో ఉపయోగపడుతుందని తెలిసింది. దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీపై అవగాహన కలిగిస్తూ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను పెంచడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమని క్లీన్‌మాక్స్ తెలిపింది.

# అలర్ట్.. అత్యవసరమైతేనే బయటకు రావాలి

విశాఖపట్నం: మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో భానుడి ప్రతాపం ఉంటుందని, అన్ని ప్రాంతాల్లో 40 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం అధికారిణి సునంద వెల్లడించారు. కర్నూలు అనంతపురం జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని పేర్కొన్నారు. కోస్తా తీరానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రత నమోదు అవుతాయని, వడగాల్పుల తీవ్రత ఉంటుందని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటికి రావాలని ప్రజలకు వాతావరణం కేంద్రం సూచించింది. రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. రోజురోజుకు మరింత తీవ్రరూపం దాలుస్తున్నాయి. పలుచోట్ల 42 నుంచి 45 డిగ్రీలకుపైగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంకంటే 3-6 డిగ్రీలు అధికంగా ఇవి రికార్డవుతుండడంతో అనేక మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, వడగాడ్పులు వీస్తున్నాయి. జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. బుధవారం అత్యధికంగా వైఎస్సార్ జిల్లా కొంగలవీడులో 45.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

**మూడురోజులు తేలికపాటి వర్షాలు**

మరోవైపు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి దక్షిణ తెలంగాణ వరకు తమిళనాడు, రాయలసీమల మీదుగా వ్యాపించి ఉన్న ద్రోణి సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభావంతో రానున్న మూడురోజులు కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) బుధవారం నివేదికలో తెలిపింది. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు కూడా సంభవించవచ్చని పేర్కొంది. అందువల్ల ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గురువారం అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలు, శుక్రవారం ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలు, శనివారం అల్లూరి సీతారామరాజు, కాకినాడ జిల్లాల్లో ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది.



# పవన్ కళ్యాణ్‌ను మెచ్చుకున్న చంద్రబాబు

మచిలీపట్నం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. ప్రజాగళం యాత్రలో భాగంగా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బందరులో రోడ్ షో నిర్వహించారు.రెండు పార్టీల అధినేతలు రావడంతో వారిని చూసేందుకు పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. దీంతో బందరు కోనేరు సెంటర్ కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఎస్సీలను హింసించి శిరోముండనం చేసిన వ్యక్తిని జగన్ ఎమ్మెల్యేను చేస్తానంటున్నాడని ధ్వజమెత్తారు. ఈ జిల్లాలో మంత్రులుగా పనిచేసిన ఇద్దరు నానిలు ఉన్నారని.. ఒకరు బూతుల నాని.. మరొకరు నీతుల నాని అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. తమను తిట్టడమే వారు పనిగా పెట్టుకున్నారన్నారు. బందరుకు ఏం చేశావో చెప్పే ధైర్యం నీతుల పేర్ని నానికి ఉందా? అని సవాల్ విసిరారు. ఎన్ని నిధులు తెచ్చాడో తెలీదు కానీ.. ముడుపులు మాత్రం బాగా తీసుకుంటాడని ఆరోపించారు.నీతుల నాని పోయాడు.. బుల్లి కిట్టు వచ్చాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు. గంజాయి బ్యాచ్ ను నిర్వహించేది కిట్టూనే అని ఆరోపించారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ కాదు.. టాప్ 10 చేపడతామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక.. భోగరాజు పట్టాభి మెమోరియల్ కు ఎన్వోసీ ఇస్తామని చంద్రబాబు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగు కోసం అందరం కలిసి పోటీ చేయాలని చెప్పిన వ్యక్తి పవన్ అని తెలిపారు. ఎంతో మంది విమర్శలు చేసినా.. అదరక బెదరక ధైర్యంగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని చంద్రబాబు మెచ్చుకున్నారు. ప్రజలు నిలిచి రాష్ట్రాన్ని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని వ్యాఖ్యానించారు. అంతకుముందు, పెడనలో తెలుగుదేశం, జనసేన నిర్వహించిన రోడ్ షోలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు వైసీపీపై తీవ్ర విమర్శలు ఎక్కుపెట్టారు. మద్యం, ఇసుక, భూదందాల డబ్బుతో ఓట్లు కొనాలని చూస్తున్నారని ఆరోపించారు.

# ఎన్నికల వేళ ఏపీలో కీలక నేతను సస్పెండ్ చేసిన బీజేపీ




అమరావతి : సార్వత్రిక ఎన్నికల ముందు ఏపీ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట ఉపాధ్యక్షుడు నిమ్మక జయరాజును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్రకటించింది.నిమ్మక జయరాజును పార్టీ నుంచి తొలగించడంపై రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ రాజు ఓ ప్రకటన విడుదల చేశారు.పార్టీ ప్రతిష్టకు నష్టం చేకూరుస్తున్నారన్న కారణంగా వివరణ ఇవ్వాలని నిమ్మక జయరాజుకు నోటీసులు జారీ చేశామని..ఆ నోటీసులపై ఆయన నుంచి ఎటువంటి స్పందన లేదని, పైగా మరిన్ని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి రావడంతో నిమ్మక జయరాజును సస్పెండ్ చేశామని రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ రాజు తెలిపారు. క్రమశిక్షణ గల పార్టీలో ఇటవంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.అరకు ఎంపీ అభ్యర్థిత్వంపై నిమ్మక జయరాజు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయడంతోనే ఆయన్ను పార్టీ బహిష్కరించింది. పొత్తులో భాగంగా అరకు ఎంపీ సీటు బీజేపీకి దక్కింది. అరకు ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరును బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. దీనిపై పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మక జయరాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్తపల్లి గీత అసలు ఎస్టీనే కాదని..ఆమెకు ఎలా సీటు కేటాయిస్తారంటూ బీజేపీ నాయకత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దీనిపై మీడియాకు ఎక్కి నానా రచ్చ చేయడంతో ఆయనపై పార్టీ అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకుంది.నిమ్మక జయరాజును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ఓ పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఇదిలా ఉంటే నిమ్మక జయ రాజు వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగడానికి రెడీ అవుతున్నారు. ఆయన ఎమ్మెల్యే ,ఎంపీగా పోటీ చేయడానికి సన్నద్ధం అవుతున్నారు. 18న కురుపాం ఆర్వో కార్యాలయంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ ధాఖలు చేయనున్నారు. 19న ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. నిమ్మక జయరాజు గతంలో కురుపాం ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

# గన్నవరం వైసీపీపై తాజా నివేదిక..వల్లభనేని వంశీ పరిస్థితి ఎలా ఉందంటే..?



అమరావతి : ఏపీలో ఎన్నికల హీట్ పెరిగింది. రాజకీయ పార్టీలన్నీ కూడా గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పార్టీ అధినేతలు, అభ్యర్థులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా , గన్నవరం నియోజకవర్గంలో రాజకీయ పార్టీల పరిస్థితి ఎలా ఉందనేది ఈ సమీక్ష ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. రానున్న ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాట్ సీట్లలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గన్నవరం నియోజకవర్గం ఒకటి. గన్నవరం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. గతంలో ఇక్కడ నుంచి టీడీపీ అభ్యర్థులే అత్యధికసార్లు విజయం సాధించారు.వల్లభనేని వంశీ 2014,2019 ఎన్నికల్లో టీడీపీ తరుపున గన్నవరం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో అతి స్వల్ప ఓట్ల తేడాతో ఆయన బయటపడటం జరిగింది. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచిన వల్లభనేని వంశీ ఈసారి వైసీపీ నుంచి బరిలోకి దిగుతుండగా.. వైసీపీ నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన యార్లగడ్డ వెంకట్రావు టీడీపీ నుంచి బరిలోకి దిగుతున్నారు. టీడీపీ నుంచి గెలిచిన వల్లభనేని వంశీ వైసీపీలో చేరడంతో పాటు, చంద్రబాబు భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. దీంతో ఎలాగైనా గన్నవరంలో వంశీని ఓడించాలని టీడీపీ నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.ఈక్రమంలోనే గత ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయిన యార్లగడ్డను పార్టీలోకి తీసుకువచ్చి వంశీపై పోటీకి దించారు. దీంతో ఇక్కడ గెలుపు ఇరు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. గన్నవరంలో మరోసారి జెండా ఎగరేయాలని టీడీపీ భావిస్తుండగా.. ఈసారి అధికారికంగా గన్నవరం తమది అనిపించుకోవాలని వైసీపీ అనుకుంటుంది. వాస్తవానికి గన్నవరం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అనే చెప్పాలి.2009, 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడ వరుసగా టీడీపీ అభ్యర్థులే గెలవగా.. వంశీ వరుసగా రెండు సార్లు గెలిచారు. ఈసారి వైసీపీ నుంచి గెలిచి గన్నవరంలో హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్నారు. గతంలో వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోవడం.. స్థానికంగా అందరికి అందుబాటులో ఉండటం.. సేవా కార్యక్రమాలు చేయడం వంటివి వెంకట్రావుకు అనుకూల అంశాలని అంటున్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతోనే ఓడిపోవడంతో ఈసారి తనదే విజయమనే ధీమా ప్రదర్శిస్తున్నారు. మరోవైపు వల్లభనేని వంశీకి నియోజకవర్గంలో మంచి పట్టుంది.దీనికి తోడు రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం కూడా ఆయనకు కలిసి వచ్చే అంశం. గన్నవరంలో టీడీపీ ఇమేజ్ కన్నా వంశీ వ్యక్తిగత ఇమేజ్‌ను ఎక్కువగా సంపాదించుకున్నారు. ఇప్పటికే వైసీపీలో పట్టు సాధించిన వంశీ... తన బలానికి జగన్ సంక్షేమ ఫలాల మద్దతు తోడయితే గెలుపు నల్లేరు మీద నడకే అని భావిస్తున్నారు. గెలుపు కోసం ఇరువురు నేతలు గట్టిగానే శ్రమిస్తున్నారు.ఆర్థికంగా ఇద్దరి నేతలు కూడా బలంగా కనిపిస్తున్నారు. వీరిలో ఎవరికి విజయావకాశాలు ఉన్నాయనేది చెప్పడం కష్టమే అంటున్నారు పరిశీలకులు. మరి గన్నవరంలో ఈసారి వీరిద్దరిలో ఎవరు విజయం సాధిస్తారో చూడాలి.

# శ్రీవారి దర్శనం , సేవలు, వసతి గదుల కోటా విడుదల...!



అమరావతి : తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు టీటీడీ కీలక సమాచారం ఇచ్చింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన జూలై నెల కోటాను (ఈ రోజు) ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.అదే విధంగా సేవా టికెట్లు, వసతి గదుల కోటాకు సంబంధించి షెడ్యూల్ ను టీటీడీ ప్రకటించింది. ఆన్ లైన్ విధానంలో వీటిని పొందాలని సూచించింది. ఏ రోజున ఏ సమయంలో వీటిని విడుదల చేసేదీ వివరించింది.

**సేవా టికెట్లు పొందాలంటే :** టీటీడీ ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు లక్కీడిప్ లో టికెట్లు మంజూరవుతాయి. ఈ టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటికెట్ల కోటాను ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన జూలై నెల కోటాను ఏప్రిల్ 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**అంగప్రదక్షిణం టోకెన్లు....:** జూలై నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన జూలై నెల ఆన్ లైన్ కోటాను ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా జూలై నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఏప్రిల్ 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు.

**గదుల కోటా విడుదల :** జూలై నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

# సుప్రీంకోర్టులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై కేంద్రం ప్రశంసలు



న్యూఢిల్లీ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లను ప్రశంసించింది. బుధవారం సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ప్రభుత్వం.1991లో ఆర్థిక సరళీకరణను ప్రారంభించి, భారత ఆర్థికవ్యవస్థ వృద్ధిలో కీలక పాత్ర పోషించిన అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్‌లను అభినందించింది. వారి నిర్ణయాల కారణంగా దేశంలో లైసెన్స్ రాజ్‌కు ముగింపు పలికారని పేర్కొంది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనానికి పీవీ, మన్మోహన్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు కంపెనీల చట్టం సహా అనేక చట్టాలను సరళీకృతం చేశాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలియజేశారు. వారి నిర్ణయంతో ఆ తర్వాత మూడు దశాబ్దాల్లో వచ్చిన ప్రభుత్వాలు పరిశ్రమల చట్టం, 1951ని సవరించాల్సిన అవసరాన్ని చూడలేదని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ప్రభావం ఉన్నప్పటికీ పరిశ్రమల చట్టం వల్ల వివిధ పరిశ్రమలపై కేంద్రం గణనీయమైన నియంత్రణను కొనసాగించేందుకు వీలు కల్పించినట్టు మెహతా స్పష్టం చేశారు. ముఖ్యంగా కొవిడ్-19 మహమ్మారి లాంటి అత్యవసర పరిస్థితుల్లో జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పరిశ్రమలను నియంత్రించే అధికారాన్ని కేంద్రం కలిగి ఉంది. ఇండస్ట్రియల్ ఆల్కాహాల్‌ను నియంత్రించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేకుంటే మహమ్మారి సమయంలో హ్యాండ్ శానిటైజర్ల ఉత్పత్తిలో రాజీపడాల్సి వచ్చేదని మెహతా వెల్లడించారు.

# ఐఐటి బాంబేలో చదివినా.. నో ప్లేస్‌మెంట్




న్యూఢిల్లీ : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటి బాంబేలో గ్రాడ్యుయేట్ పట్టాలు పొందిన విద్యార్థుల్లో కనీసం 36 శాతం మందికి ఉద్యోగాలు రాలేదని గ్లోబల్ ఐఐటి పూర్వ విద్యార్థుల సపోర్ట్ గ్రూప్ వెల్లడించిన డేటాలో తెలిసింది.ఐఐటి కాన్పూర్ విద్యార్థి ధీరజ్ సింగ్ ఈ గ్రూపును నిర్వహిస్తున్నారు. మొత్తంగా ఈ ఏడాది రెండు వేల మంది గ్రాడ్యుయేట్లు కాగా, వారిలో 712 మంది విద్యార్థులు 2024 సంవత్సరానికి ప్లేస్‌మెంట్ సెల్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. డిసెంబరులో ఈ ప్లేస్‌మెంట్ సీజను ప్రారంభమవుతుంది. ఇది మేలో ముగుస్తుంది.ఈ గ్రూపు అందించిన డేటా ప్రకారం, 2023లో 2209 మంది రిజిస్టర్డ్ విద్యార్థులు వుండగా 1485 మందికి ప్లేస్‌మెంట్ వచ్చింది. అంటే 32.8 శాతం మంది గత సీజనులో ఎలాంటి ప్లేస్‌మెంట్ లేకుండా వుండిపోయారు. ఇంత ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో చదివి కూడా కేంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగాలు తక్కువ మందికే రావడం పట్ల ఆ గ్రూపు ఆందోళన వ్యక్తం చేసింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కంపెనీలను కేంపస్‌కు ఆహ్వానించడానికి పెద్ద పోరాటాలు చేయాల్సి వస్తోందని ఐఐటి-బాంబే ప్లేస్‌మెంట్ సెల్ అధికారి ఒకరు హిందూస్తాన్ టైమ్స్‌కు తెలిపారు. అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు నెలకొనడమే ఇందుకు కారణమన్నారు. ఒకవేళ కేంపస్‌కు వచ్చినా సంస్థ ముందుగా నిర్ణయించిన వేతన ప్యాకేజీలను ఆమోదించడానికి చాలా కంపెనీలు ఇష్టపడడం లేదన్నారు. అనేక దఫాలుగా చర్చలు జరిపితేనే గానీ ఒక అంగీకారానికి రావడం కూడా కష్టమవుతోందన్నారు.సాధారణంగా అంతర్జాతీయ కంపెనీలు ఎక్కువగా ఐఐటిలకు వెళుతుంటాయి. ఈసారి ఐఐటి బాంబేకు కూడా దేశీయ కంపెనీలు మాత్రమే వెళ్ళాయి. ఐఐటి ఢిల్లీ, ఐఐటి కాన్పూర్‌ల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఈఏడాది ఫిబ్రవరి 28వరకు ఐఐటి ఢిల్లీలో ప్లేస్‌మెంట్ అయిన విద్యార్థుల సంఖ్య 1036గా వుందని ఆర్‌టిఐ సమాధానం ద్వారా వెల్లడైంది. కేంపస్ రిక్రూట్‌మెంట్‌కు ఎంతమంది నమోదు చేసుకున్నారనే వివరాలు వెల్లడించలేదు.ఐఐటి కాన్పూర్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 2024లో 69శాతం మందికి ప్లేస్‌మెంట్ రావచ్చని అంచనా వేశారు. 2023, 2022 సంవత్సరాల్లో వరుసగా 91, 90శాతంగా ఈ ప్లేస్‌మెంట్‌లు వున్నాయి. కార్మిక విభాగ ఆర్థికవేత్త సంతోష్ మెహ్రోత్రా టెలిగ్రాఫ్‌తో మాట్లాడుతూ ఐఐటిల్లో కేంపస్ రిక్రూట్‌మెంట్‌లు మందగించడానికి కారణాలు వక్రీకరించబడిన అభివృద్ధి, చిన్న కంపెనీలను పణంగా పెట్టి పెద్ద కంపెనీలు అభివృద్ధి చెందడమని పేర్కొన్నారు.గత పదేళ్ళలో దేశంలో విద్యావంతుల్లో నిరుద్యోగిత రేటు బాగా పడిపోయిందని చెప్పారు. అయితే గ్రాడ్యుయేట్ల విషయానికి వస్తే, గత దశాబ్ద కాలంలో నిరుద్యోగరేటు 19.2 శాతం నుండి 35.8 శాతానికి పెరిగిందన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్ల విషయంలో కూడా ఇది 21.3 శాతం నుండి 36.2 శాతానికి పెరిగిందన్నారు.భారత్‌పై ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) అందచేసిన నివేదిక ప్రకారం, దేశంలో దాదాపు 82 శాతం మంది అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారు. దాదాపు 90 శాతం మంది చిన్నా చితకా ఉద్యోగాలే చేస్తున్నారు. సంఘటిత రంగంలో కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు అనియత రంగంలోనే వున్నారని 2019, 2022 మధ్య ఈ ధోరణి బాగా పెరిగిందని ఐఎల్‌ఓ పేర్కొంది.

# జీవం పోసుకోకముందే.. వేలాది జంటల ఆశలు సమాధి!



అమరావతి : హమాస్ ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోన్న విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ నుంచి చేస్తోన్న ఈ దాడుల్లో 33వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా.ఈ క్రమంలో ఓ ఊహించని అంశం వెలుగులోకి వచ్చింది. కృత్రిమ గర్భధారణ కోసం నిల్వ ఉంచిన వేల సంఖ్యలో పిండాలు, వీర్య నమూనాలు దెబ్బతిన్నట్లు తేలింది. ఈ పరిణామం సంతానం కోసం ఎదురుచూస్తోన్న వేలాది మంది దంపతుల ఆశలకు గండికొట్టినట్లయింది.గాజా యుద్ధంలో భాగంగా అక్కడి అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటైన అల్ బాస్మా ఐవీఎఫ్ సెంటర్‌పై ఇజ్రాయెల్ సేనలు గతేడాది డిసెంబర్‌లో దాడులు జరిపాయి. ఆ ప్రభావంతో ఆసుపత్రిలోని ఎంబ్రియాలజీ యూనిట్‌లో ఉన్న ఐదు లిక్విడ్ నైట్రోజన్ ట్యాంకులు దెబ్బతిన్నాయి. అత్యంత శీతలంగా ఉండే ద్రవం ఆవిరైపోవడంతో.. ట్యాంకుల లోపల ఉష్ణోగ్రతలు పెరిగాయి. దాంతో అందులో ఉన్న వేల సంఖ్యలో పిండాలు, వీర్య నమూనాలతోపాటు ఫలదీకరణం చెందని అండాలు ఛిద్రమైనట్లు గుర్తించారు. ఈ పరిణామం సంతానం లేని వందల మంది పాలస్తీనీయన్ దంపతులకు తీరని వేదనను మిగిల్చిందని ఐవీఎఫ్ సెంటర్ నిర్వాహకులు వెల్లడించారు.'దాదాపు ఐదు వేల నమూనాల్లో ప్రాణాలు లేదా జీవం పోసుకునే అవకాశం ఉన్నవి అధికంగా ఉన్నాయి. ఇందులో సగానికి పైగా దంపతుల నుంచి మళ్లీ నమూనాలు సేకరించడం కష్టమే. ఇవన్నీ నాశనం కావడం చూస్తుంటే నా హృదయం ముక్కలై పోయింది' అని ఐవీఎఫ్ సెంటర్ నిర్వహిస్తోన్న డాక్టర్ బహేలిద్దీన్ ఘలాయినీ వాపోయారు. ఐవీఎఫ్ పద్ధతిలో సంతానం పొందేందుకు అయ్యే ఖర్చు కోసం ఎంతో మంది దంపతులు తమ టీవీలు, నగలను సైతం అమ్ముకున్నారని తెలిపారు.

# "ఇంట్లోకి దూరి చంపేస్తాం".. పీఎం మోడీ వ్యాఖ్యలపై స్పందించిన అమెరికా..



న్యూఢిల్లీ : పాకిస్తాన్ గడ్డపై నుంచే భారత వ్యతిరేక తీవ్రవాదం వ్యాప్తి చెందుతుందనే ఆరోపణలపై స్పందించేందుకు అమెరికా నిరాకరించింది. ఇరు దేశాలు కూడా చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాని బుధవారం పేర్కొంది.అమెరికా అత్యున్నత అధికారి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ.. రెండు దేశాలు కూడా ఉద్రిక్తతలను పెరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇటీవల ఏప్రిల్ 5న బ్రిటిష్ వార్త పత్రిక ది గార్డియన్ ఒక కథనంలో.. పాకిస్తాన్ వ్యాప్తంగా జరుగున్న టార్గెటెడ్ హత్యల్లో భారత ప్రమేయం ఉందని ఆరోపించింది. అయితే, గార్డియన్ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది.ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదుల్ని హతమార్చేందుకు సరిహద్దులను కూడా దాటేందుకు భారత్ వెనకడాడని వ్యాఖ్యానించారు. "ఇంట్లోకి దూరి ఉగ్రవాదుల్ని చంపేస్తాం" అని అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై ప్రశ్నించగా.. ''అమెరికా ఈ సమస్య మధ్యకు రావాలనుకోవడం లేదు. అయతే, భారత్- పాకిస్తాన్ పరిస్థితి తీవ్రత పెంచకుండా చర్చల ద్వారా పరిష్కారాలు కనుగొనాలని ప్రోత్సహిస్తాం" అని యూఎస్ స్టేట్ డిపార్ట్మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ చెప్పారు.ఇటీవల గార్డియన్ కథనం వెలువడిన తర్వాత రిషికేష్‌లో ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ.. "ఈ రోజు, దేశంతలో బలమైన ప్రభుత్వం ఉంది. బలమైన మోడీ ప్రభుత్వంలో ఉగ్రవాదులను వారి ఇళ్లలోకి చొరబడి చంపుతాం" అని వ్యాఖ్యానించారు. దేశ శాంతికి విఘాగం కలిగించే ఉగ్రవాదుల్ని ప్రభుత్వం విడిచిపెట్టదని, వారు పాకిస్తాన్ తిరిగి వెళ్లినా వేటాడటం ఖామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై పాకిస్తాన్ స్పందిస్తూ.. భారత్ రెచ్చగొట్టే వ్యాఖ్యల్ని చేస్తుందని ఆరోపించింది. ఇలాంటివి దీర్ఘకాలిక సంబంధాలకు విఘాతమని పేర్కొంది. పాకిస్తాన్ శాంతి కోసం ఎల్లప్పుడూ తన నిబద్ధతను ప్రదర్శిస్తుందని పేర్కొంది.


రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పవన్ కల్యాణ్‌కు హ్యాండిచ్చిన కీలక నేత



అమరావతి : సార్వత్రిక ఎన్నికల ముందు జనసేనకు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీని ఎదుర్కొనేందుకు టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమి కట్టిన సంగతి అందరికి తెలిసిందే.అసలు కూటమి కార్యరూపం దాల్చడానికి ముఖ్య కారకుడే జనసేన అధినేత పవన్ కళ్యాణ్. అయితే కూటమి ఏర్పడిన తరువాత ఆ పార్టీ నుంచే ఎక్కువ వ్యతిరేకం వ్యక్తం కావడం గమనార్హం. 40 ఎమ్మెల్యే సీట్లు ఆశించిన జనసేన కార్యకర్తలకు భంగపాటు తప్పలేదు.కేవలం 21 స్థానాల్లో మాత్రమే జనసేన పోటీ చేయడంపై ఆ పార్టీ కార్యకర్తలు తమ అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేశారు. ఈ 21 స్థానాల్లో కూడా వేరే పార్టీల నుంచి వారికి టికెట్లు కేటాయించడంపై జనసేనలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. జనసేన పార్టీలో టికెట్ దక్కని నేతలు బహిరంగానే తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. పవన్ వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు చేస్తూ జనసేన నాయకులు పార్టీ నుంచి బయటకు వచ్చేస్తున్నారు.ఇప్పటికే పరుచూరి భాస్కరరావు,పితాని బాలకృష్ణ, పోతిన మహేష్, శెట్టిబత్తుల రాజబాబు, మాకినీడి శేషుకుమారి వంటి నాయకులు జనసేనకు రాజీనామా చేశారు. తాజాగా మరో కీలక నేత జనసేనకు గుడ్ బై చెప్పడానికి సన్నద్ధం అవుతున్నారు. నంద్యాల జనసేన కోఆర్డినేటర్ విశ్వనాథ్ సైతంపార్టీని వీడటానికి సిద్ధమవుతున్నారు. గతంలో నంద్యాలలో పర్యటించిన సమయంలో ఇక్కడి సీటు విశ్వనాథ్‌కే కేటాయిస్తానని పవన్ హామీ ఇచ్చారు. పొత్తులో భాగంగా ఆ సీటు ఇప్పుడు టీడీపీకి ఖరారు కావడంతో .. విశ్వనాథ్‌కు మొండిచేయి ఎదురైంది.టికెట్ దక్కక పోవడంతో విశ్వనాథ్ కొంత కాలంగా అసంతృప్తితో ఉన్నారు. దీనికి తోడు విశ్వనాథ్ పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న విశ్వనాథ్‌తో వైసీపీ నేతలు చర్చలు జరిపారు. దీంతో ఆయన వైసీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఆయనను పార్టీలోకి శిల్పా మోహన్ రెడ్డి ఆహ్వానించనున్నారు. కాగా ఈ సమయంలో విశ్వనాథ్ వెంట భారీగా జనసేన నాయకులు కూడా వైసీపీ కండువా కప్పుకునే అవకాశం ఉందని తెలుస్తుంది.

# టీడీపీ కోసం రంగంలోకి ముగ్గురు వ్యూహకర్తలు - గేమ్ ఛేంజ్..!



అమరావతి : ఏపీలో ఎన్నికల పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఎన్డీఏ కూటమి వర్సస్ వైసీపీ మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.ముఖ్య నేతలు ప్రచారం హోరెత్తిస్తున్నారు. టీడీపీ, వైసీపీల వెనుక రాజకీయ వ్యూహకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారు. టీడీపీ కోసం తాజాగా ముగ్గురు వ్యూహకర్తలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గెలుపు దక్కించుకోవటమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్న వేళ వీరి పాత్ర కీలకంగా మారుతోంది.

**రంగంలోకి వ్యూహకర్తలు :** ఏపీలో వైసీపీ కోసం ఐ ప్యాక్ టీం పని చేస్తోంది. వ్యూహకర్త రుషి రాజ్ సింగ్ టీం చాలా రోజులుగా గ్రౌండ్ లో వర్క్ చేస్తోంది. ఎమ్మెల్యేల మార్పులోనూ కీలకంగా పని చేసింది. ఇప్పుడు జగన్ తో సహా పార్టీ నేతల ఎన్నికల ప్రచారం పైన ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తోంది. సామాజిక సమీకరణాలు...ఎన్నికల్లో చేయాల్సిన మార్పుల, అమలు చేయాల్సిన సూచనల పైన సలహాలు అందిస్తోంది. ఇటు టీడీపీ కోసం రాబిన్ శర్మ టీం చాలా రోజులుగా వ్యూహాలు అందిస్తోంది. కొద్ది నెలల క్రితం ప్రశాంత్ కిశోర్ ఎంట్రీ ఇచ్చారు. ప్రశాంత్ కిశోర్ ప్రస్తుతం చంద్రబాబు కోసం పని చేస్తున్నట్లు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిర్ధారించారు. పీకే వ్యూహాలను టీడీపీ, రాబిన్ శర్మ అమలు చేస్తోంది.

**చంద్రబాబు కోసం రంగంలోకి :** రాబిన్ శర్మ టీం టీడీపీకి రాజకీయ వ్యూహాలు అందించటం ప్రారంభించిన తరువాత అనేక కార్యక్రమాలు నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల మొదలు బాదుడే బాదుడు, ప్రజాగళం వంటి కార్యక్రమాలకు రూప కల్పన చేసారు. అభ్యర్దుల ఎంపికలోనూ కీలకంగా వ్యవహరించారు. వైసీపీ అభ్యర్దులకు ధీటుగా సామాజిక సమీకరణాలను అమలు చేస్తూ సర్వేలు చేయించారు. పొత్తుల్లో భాగంగా బీజేపీ, జనసేనకు ఇవ్వాల్సిన సీట్ల విషయంలోనూ సూచనలు అందించారు. అయితే, రాబిన్ శర్మ సూచనలకు భిన్నంగా చంద్రబాబు కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్దులను ఖరారు చేసారు. సర్వే నివేదికల ఆధారంగా మార్పులు వస్తుండటంతో ప్రశాంత్ కిశోర్ సూచనలను తీసుకోవాలని నిర్ణయించారు.

**కలిసొచ్చేదెవరికి:** తాజాగా ప్రశాంత్ కిశోర్ తాను చంద్రబాబుకు పని చేయటం లేదని చెప్పుకొచ్చారు. కానీ, క్షేత్ర స్థాయిలో మాత్రం ప్రశాంత్ కిశోర్ టీడీపీ కోసం నేరుగా పని చేస్తున్న రాబిన్ శర్మ టీంకు సలహాలు, సూచనలు అందిస్తున్నారని తెలుస్తోంది. ఇదే సమయంలో తాజాగా ఏపీలో పరిస్థితుల పైన కాంగ్రెస్ కు వ్యూహకర్తగా సేవలు అందించిన సునీల్ కనుకోగలు సలహాలు తీసుకున్నట్లుగా సమాచారం. ఆయన కూటమి నుంచి పోటీ చేస్తున్న అభ్యర్దుల ఎంపిక విషయంలో కొన్ని మార్పులు చేసినట్లు పార్టీలో చర్చ సాగుతోంది. ఇక.. ఎన్నికల సమయంలో వీరి సలహాలు టీడీపీకి ఏ మేర మేలు చేస్తాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. ఇటు వైసీపీకి ఐ ప్యాక్ సహకారం అందిస్తోంది. దీంతో...వ్యూహకర్తల్లో ఎవరి లెక్కలు కలిసి వస్తాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# చంద్రబాబు, లోకేష్ పై కేసులివే- నామినేషన్ల వేళ పోలీసుల ఈ మెయిల్..!



అమరావతి : ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఇవాల్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అయితే నామినేషన్లలో పేర్కొనాల్సిన కేసుల వివరాలను తమకు పోలీసులు ఇవ్వడం లేదంటూ చంద్రబాబు, లోకేష్ సహా పలువురు టీడీపీ నేతలు గతంలో హైకోర్టును ఆశ్రయించడం, విచారణ తర్వాత వాటిని అందించాలని ఆదేశాలు రావడం జరిగిపోయాయి.అయితే ఇవాళ నామినేషన్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పోలీసులు స్పందించారు.రాష్ట్రంలో పోలీసులు, సీఐడీ సహా ఇతర దర్యాప్తు సంస్థలు తమపై నమోదు చేసిన కేసుల వివరాలు ఇవ్వాలంటూ చంద్రబాబు, లోకేష్ తో పాటు పలువురు టీడీపీ నేతలు చేసిన వినతిపై స్పందించిన పోలీసులు.. వారికి ఈ మెయిల్ లో వివరాలు పంపారు. వీటి ప్రకారం చంద్రబాబు, లోకేష్ ఇద్దరిపై చెరో 23 కేసులు పెండింగ్ లో ఉన్నట్లు తేలింది. వీటి వివరాలను కూడా పోలీసులు ఈ మెయిల్ లో పంపడంతో వాటిని నామినేషన్లలో పొందుపరిచేందుకు వీరు సిద్ధమవుతున్నారు.తాజాగా పోలీసులు పంపిన ఈ మెయిల్ ప్రకారం చంద్రబాబుపై సీఐడీ కేసులు 8 ఉన్నాయి. అలాగే లోకేష్ పై ఓ సీఐడీ కేసు ఉంది. చంద్రబాబు జిల్లాల పర్యటనల్లో 15 కేసులు నమోదు చేశారు. అలాగే లోకేష్ యువగళం పాదయాత్రలో పలు కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల వివరాలు ఇవ్వాలని వీరు గత కొంతకాలంగా కోరుతున్నా పోలీసులు ఇచ్చేందుకు ఇష్టపడలేదు. ఈ వివరాలు తమ వద్ద లేవని కూడా హైకోర్టుకు చెప్పారు. కానీ చివరికి హైకోర్టు ఆదేశాలతో ఇవ్వక తప్పలేదు.

# సీఎం జగన్ యాత్ర పై నిఘా - కీలక నిర్ణయాలు..!



అమరావతి : ఏపీలో ఎన్నికల సంగ్రామం కీలక దశకు చేరింది. నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ప్రధాన నేతలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. విజయవాడ కేంద్రంగా జగన్ పైన జరిగిన రాయి దాడి సంచలనంగా మారింది.దీని పైన విచారించిన పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన రాజకీయంగా దుమారానికి కారణమైంది. ఈ ఘటన తరువాత పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జగన్ యాత్ర పైన నిఘా పెంచింది. భద్రతలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.జగన్ పైన దాడి చేసిన వారిని పోలీసులు గుర్తించారు. విజయవాడ సెంట్రల్ కు చెందిన దుర్గారావు, సతీష్ ఈ దాడికి కారుకులుగా చెబుతున్నారు. వీరిని పోలీసులు విచారించినట్లు తెలుస్తోంది. సిమెంట్ రాయి ముక్కతో దాడి చేసినట్లు నిర్ధారించారు. జగన్ పైన దాడిని ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంది. వీఐపీల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించింది. దీంతో, జగన్ భద్రతలో భాగంగా ఇప్పటికే యాత్రలో గజమాలలు, పూలు వేయటాన్ని అధికారులు నిషేదించారు. అదే విధంగా బస్సు కు ముందు వంద అడుగుల వరకు రోప్ పార్టీతో రక్షణ ఏర్పాటు చేసారు.రాత్రి సమయాల్లో బస్సు పైన నుంచి యాత్రలో పాల్గొనకండా షెడ్యూల్ రూపొందించాలని పార్టీ నేతలకు సూచించారు. ఇప్పుడు తాజాగా మరికొన్ని చర్యలు చేపట్టారు. జగన్ బస్సు యాత్ర పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. బస్సు యాత్ర సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సీసీ కెమేరాలతో ఒక వాహనం కొనసాగనుంది. 360 డిగ్రీల కోణంలో ఈ కెమేరా వ్యవస్థ పని చేయనుంది. సీసీ కెమేరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ లో అధికారులు పూర్తిగా యాత్రను పర్యవేక్షించనున్నారు.బస్సు యాత్ర తరువాత ఈ నెల 25వ తేదీ నుంచి జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనన్నారు.

# 'పశ్చిమ' సమరం రసవత్తరం




భీమవరం : పశ్చిమగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు, నరసాపురం ఎంపి స్థానం ఉన్నాయి. గత ఎన్నికల్లో వైసిపి ఐదు చోట్ల, టిడిపి రెండు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోగా, ఎంపి స్థానం వైసిపి దక్కించుకుంది.ఈసారి ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఎన్నికల బరిలో దిగగా, వైసిపి ఒంటరిగా ముందుకు సాగుతోంది. ఇరుపార్టీలు అభ్యర్థుల ఎంపికను పూర్తిచేయడంతో, ఎన్నికల బరిలో నువ్వానేనా అన్నట్లు అంతా తలపడుతున్నారు. ఒక ఉండి నియోజకవర్గంలో మాత్రం ప్రతిపక్ష టిడిపి అభ్యర్థిపై అధిష్టానం పిల్లిమొగ్గలు వేస్తుండటంతో అక్కడ రాజకీయం గరంగరంగా మారింది.

**'పశ్చిమ'లో ఇలా..:** నరసాపురం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో వైసిపి గెలిచింది. ఇక్కడ టిడిపి, బిజెపి, జనసేన పొత్తులో భాగంగా ఈసారి జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ నుంచి బొమ్మిడి నాయకర్ పోటీ చేస్తున్నారు. వైసిపి అభ్యర్థిగా సిట్టింగు ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్‌రాజు మరోసారి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి కానూరి ఉదయభాస్కర్ కృష్ణప్రసాద్ పోటీ చేస్తున్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో గత ఎన్నికల్లో టిడిపి నుంచి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గెలిచారు. ఈ ఎన్నికల్లోనూ మరోసారి ఆయనే పోటీ చేస్తున్నారు. వైసిపి నుంచి గుడాల గోపీ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి కొలుకులూరి అర్జునరావు పోటీ చేస్తున్నారు. ఆచంట నియోజకవర్గం నుంచి వైసిపి తరపున సిట్టింగు ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పోటీ చేస్తున్నారు. టిడిపి నుంచి మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు. తణుకు నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పోటీ చేస్తున్నారు. జనసేన టికెట్ ఆశించిన విడివాడ రామచంద్రరావు సహకరించని పరిస్థితి నెలకొంది. వైసిపి అభ్యర్థిగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి కడలి రామారావు పోటీ చేస్తున్నారు. భీమవరం నియోజకవర్గంలో వైసిపి తరపున సిట్టింగు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు. జనసేన అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి ఎ సీతారాం పోటీ చేస్తున్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి వైసిపి తరపున మంత్రి కొట్టు సత్యనారాయణ పోటీ చేస్తున్నారు. అవినీతి ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. జనసేన అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మార్నీడి శేఖర్ పోటీ చేస్తున్నారు.

**మంతెన రామరాజుకు పార్టీ నుంచి వ్యతిరేకత**

ఉండి నియోజవర్గం నుంచి టిడిపి సిట్టింగు ఎమ్మెల్యే మంతెన రామరాజు మరోసారి పోటీ చేస్తున్నారు. ఈయనపై పార్టీ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి టిడిపి ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందిన వేటుకూరి వెంకట శివరామరాజుకు టికెట్ రాకపోవడంతో రెబల్‌గా పోటీలోకి దిగడం కొంత సమస్యగా మారింది. అదే తరుణంలో ఇక్కడ మంతెన రామరాజును మార్చి ఇటీవలే టిడిపిలో చేరిన రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. దీనికి వ్యతిరేకంగా రామరాజు అనుచరులు పెద్దయెత్తున ఆందోళన నిర్వహించారు. ఈ అంశాలన్నీ టిడిపికి మైనస్‌గా మారాయి. వైసిపి నుంచి పివిఎల్ నరసింహరాజు పోటీ చేస్తున్నారు. పార్టీ బలంపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. కాంగ్రెస్ నుంచి వేగేశ్న గోపాల కృష్ణరాజు పోటీ చేస్తున్నారు.

**ఎంపి స్థానంలో ఎవరి లెక్కలు వారివే..**

నరసాపురం ఎంపి బరిలో బిజెపి అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మ పోటీ చేస్తున్నారు. ఇక్కడ బిజెపికి పెద్దగా బలం లేదు. వైసిపి ఎంపి అభ్యర్థిగా గూడూరి ఉమాబాల పోటీ చేస్తున్నారు. రాజకీయంగా బలమైన అభ్యర్థి కాదు. కాంగ్రెస్ నుంచి ఎంపి అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల.. నేటి నుంచే నామినేషన్లు




హైదరాబాద్ : సార్వత్రిక ఎన్నికల్లో ఇవాళ కీలక ఘట్టం చోటుచేసుకుంది. నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ గురువారం (ఏప్రిల్ 18) నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలు సహా 10 రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జారండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, జమ్మూకశ్మీర్.. రాష్ట్రాల్లో మొత్తం 96 లోక్‌సభ స్థానాలకు గానూ 4వ దశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.దీంతో ఈ రోజు నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది. సెలవు దినాలు మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. పార్లమెంట్ స్థానాలకు కలెక్టరేట్‌లలో, అసెంబ్లీ స్థానాలకు ఆయా నియోజకవర్గ ప్రధాన కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ చేపడతారు. లోక్‌సభ అభ్యర్థి రూ.25 వేలు, శాసనసభ అభ్యర్థి రూ.10 వేలు చొప్పున ధరావతు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇందులో 50 శాతం చెల్లిస్తే సరిపోతుంది.నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే ఆర్వో కార్యాలయం లోపలికి అనుమతి ఉంటుంది. నామినేషన్ వేసే అభ్యర్థుల ఊరేగింపుతో పాటు దాఖలు చేసే ప్రాంతంలో పూర్తిగా వీడియో రికార్డింగ్ చేస్తారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయనున్నారు. రేపు, ఈనెల 22, 25 తేదీలు మంచి రోజులు కావడంతో ఎక్కువ నామినేషన్‌లు వేసే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఏప్రిల్ 29న ప్రకటించనున్నారు. ఇక నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29న అవకాశం ఇచ్చారు. మే 13న పోలింగ్ ఉంటుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.ఓటుహక్కు వినియోగించుకునే విషయంలో 85 ఏళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించారు. మే 8లోపు వీరు ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం ఉన్నది. మరోవైపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో నేటి (గురువారం) నుంచి ఓటింగ్ పూర్తయ్యే వరకు బ్యాంకు లావాదేవాలపై నిఘా పెడుతున్నారు. బ్యాంకుల నుంచి లక్ష రూపాయాలు, ఆపై డ్రా చేసినా, జమ చేసినా ఆ ఖాతాలను పరిశీలించనున్నారు. రూ. 10లక్షలకు మించి డ్రా చేసిన వారి సమాచారాన్ని బ్యాంకు అధికారులు ఐటీ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. తగిన ఆధారాలు చూపిస్తేనే ఆయా డబ్బును వెనక్కి ఇస్తున్నారు.

# ఎంతో మందికి స్ఫూర్తిగా "సారిక".. అరుదైన వ్యాధితో బాధపడుతూ సివిల్స్ సాధించారు..



అమరావతి : అత్యంత అరుదైన వ్యాధితో బాధపడుతూ కూడా ఓ యువతి యూనియన్ పబ్లిక్ సర్వీస్(యూపీఎస్సీ) రాసి ర్యాంక్ సాధించింది. కండరాల కదలికను ప్రభావితం చేసే పట్టుకతో వచ్చే "సెరిబ్రమ్ పాల్సీ" అనే వ్యాధితో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని సారిక ఏకే అనే యువతి సివిల్స్ సాధించారు.తన రెండో ప్రయత్నంలో సారిక ఈ ఘనత సాధించారు. తన కుడి చేతిని ఉపయోగించలేని సారిక ఎడమచేతి ద్వారా మోటరైజ్డ్ వీల్ చైర్‌ని ఉపయోగించే వారు. తన రెండో ప్రయత్నంలో ఉత్తీర్ణత సాధించి 922వ ర్యాంక్ సాధించారు.తాను ఈ రిజల్ట్స్ చూసి షాక్ అయ్యానని సారిక చెప్పారు. నేను సివిల్స్ క్లియర్ చేయాలని ఆశించాను, తాను ఈ ఆనందాన్ని చెప్పడాని తన దగ్గర మాటలు లేవని అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తైన తర్వాత సివిల్ సర్వీసెస్ ఎంచుకోవాలని నిర్ణయించుకున్నానని, తన కుటుంబం, స్నేహితులు, ఉపాధ్యాయుల మద్దతు కారణంగానే ఈ ఘటన సాధించినట్లు సారిక వెల్లడించారు. తన తల్లిదండ్రులే తనకు పెద్ద మద్దతును ఇచ్చారని చెప్పారు. వైకల్యంలో బాధపడుతున్న ఇతరుకు సందేశం ఇస్తూ పాలో కోయెల్హో రాసిన "ఆల్కెమిస్ట్" పుస్తకం నుంచి ఒక ప్రసిద్ధ వ్యాఖ్యాన్ని చెప్పారు. "మీరు నిజంగా ఏదైనా కోరుకున్నప్పుడు.. దానిని సాధించడంలో విశ్వం మొత్తం మీకు సాయం చేస్తుంది" అని అన్నారు.పరీక్ష సమయంలో తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ఆమె చెప్పారు. ప్రిలిమినరీ పరీక్షా కేంద్రం కోజికోడ్‌లో ఉందని, వికలాండులకు అనుకూలంగా సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. మెయిన్స్ పరీక్ష్ కోసం తిరువనంతపురం వెళ్లాల్సి వచ్చిందని, వారం రోజుల ప్రక్రియ కావడంతో ఆమె తన తల్లిదండ్రులతో అక్కడే అద్దె రూంలో ఉంటూ పరీక్షకు వెళ్లానని చెప్పింది. తన ఎగ్జామ్ కోసం ఖతార్‌లో పనిచేస్తూు తన నాన్న తిరిగి వచ్చినట్లు చెప్పారు. రాతపరీక్షలో తనకు సాయం చేసేందుకు రైటర్ సాంయ తీసుకున్నట్లు చెప్పారు. తన ఇంటర్వ్యూ ప్రక్రియ ఢిల్లీలోని కేరళ హౌజ్‌లో జరిగిందని చెప్పారు. అయితే, ఐదుగురు సభ్యులు ఉన్న ఇంటర్వ్యూ ప్యానెల్ ఎంతో ఫ్రెండ్లీగా వ్యవహరించారని చెప్పారు. తన గ్రాడ్యుయేషన్ సబ్జెక్ట్స్, కోజికోడ్ గురించి అడిగారని, కరెంట్ అఫైర్స్ గురించి తక్కువ ప్రశ్నలు ఉన్నాయని సారిక తెలిపారు.

# భారతదేశ జనాభా 144.17 కోట్లు!

న్యూఢిల్లీ: భారతదేశ జనాభా 144.17 కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్(యూఎన్ఎఫ్‌పీఏ) అంచనా వేసింది. ఈ మేరకు స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్-2024 నివేదికను విడుదల చేసింది.ఇండియాలోని మొత్త జనాభాలో 24 శాతం మంది 14 ఏళ్లలోపువారే ఉన్నారని వెల్లడించింది.10 నుంచి 19 ఏళ్లలోపు వారు 17 శాతం, 10 నుంచి 24 ఏళ్లలోపువారు 26 శాతం, 15 నుంచి 64 ఏళ్లలోపు వయసున్నవారు 68 శాతం మంది ఉన్నారని వివరించింది. 65 ఏళ్లు దాటినవారు దేశ జనాభాలో 7 శాతం ఉన్నట్లు తెలిపింది. ఇండియాలో పురుషుల్లో సగటు జీవన కాలం 71 ఏళ్లు కాగా, మహిళల్లో 74 ఏళ్లుగా ఉన్నట్లు పేర్కొంది. దేశంలో జనాభా మరో 77 సంవత్సరాల్లో రెట్టింపు కానుందని తెలియజేసింది. భారత్ పొరుగుదేశమైన చైనాలో జనాభా 142.5 కోట్లకు చేరినట్లు పేర్కొంది.

# Centre's Big Praise For Former PM Manmohan Singh In Supreme Court



The BJP-led central government commended former prime minister PV Narasimha Rao and his then finance minister, Manmohan Singh, for their pivotal roles in initiating economic liberalisation and opening up the Indian economy in 1991. During a hearing in the Supreme Court, the government said that the move effectively marked the end of the era of 'licence raj'.Solicitor General Tushar Mehta informed a nine-judge bench led by Chief Justice DY Chandrachud that the economic reforms introduced by Mr Rao and Mr Singh had liberalised numerous laws, including the company law and the Trade Practices Act MRTP. However, he highlighted that subsequent governments over the following three decades did not see the need to amend the Industry (Development and Regulation) Act, 1951.The response came after the bench criticised of the IDRA, 1951, describing it as archaic and indicative of the restrictive policies of the 'licence raj' era.Mr Mehta emphasised that despite the winds of change brought by economic reforms, the IDRA remained untouched, allowing the Centre to maintain significant control over various industries.In 1991, faced with a foreign reserves crisis, the Narasimha Rao-led government introduced three transformative economic reforms: globalisation, liberalisation, and privatisation. Mr Mehta also clarified that the Centre's withdrawal from controlling industries did not indicate a lack of regulatory authority. He stressed that the Centre retained the power to regulate industries in the national interest, particularly during emergencies like the Covid-19 pandemic. Mr Mehta elaborated that had the Union government not had the authority to regulate industrial alcohol, especially for producing hand sanitizers during the pandemic, the robust response to the crisis would have been compromised.

# Big setback for BSP as both Rajasthan MLAs join Eknath Shinde's Shiv Sena




Rajasthan Lok Sabha Election 2024: Two Bahujan Samaj Party (BSP) MLAs in Rajasthan -- Manoj Kumar and Jaswant Singh Gurjar -- have joined the Eknath Shinde faction of the Shiv Sena in Mumbai, saying they will support Prime Minister Narendra Modi.Polling in Rajasthan will take place in the first and second phases of the Lok Sabha elections.

Who are BSP leader Manoj Kumar and Jawant Singh Gurjar?


Manoj Kumar represents the Sudalpur Assembly constituency while Jaswant Singh Gurjar is the legislator from Badi in Rajasthan.It has come as a big setback for the former Uttar Pradesh Chief Minister Mayawati's BSP as the party had won only two seats in the Rajasthan Assembly election, held in December last year. And now, both the MLAs have joined Shiv Sena-Shinde camp.Manoj Kumar defeated Congress' Krishna Poonia whereas Gurjar won the contest against BJP's Giriraj Malinga.To recall, in the 2008 Assembly polls, the BSP won six seats but all its legislators joined the Congress a year later.Similarly, in 2018, the BSP won six seats but all its MLAs later joined the Congress.Rajasthan has a total of 25 Lok Sabha seats.A look at Lok Sabha seats in Rajasthan: Sikar, Churu, Jhunjhunu, Bikaner, Ganganagar, Jaipur, Jaipur Rural, Alwar, Dausa, Nagaur, Karauli-Dholpur, Bharatpur, Ajmer, Banswara, Barmer, Bhilwara, Chittorgarh, Jalore, Jhalawar-Baran, Jodhpur, Kota, Pali, Rajsamand, Tonk-Sawai Madhopur, and Udaipur.

# Congress Leader Supriya Shrinate Calls Killed Naxals 'Martyrs'



In what could prove to be a self-goal for the Congress party ahead of the 2024 Lok Sabha Elections, Congress leader and spokesperson Supriya Shrinate called the naxals killed in the encounter in Chhattisgarh as Shaheed ("martyrs").The Congress leader was questioned about the encounter in which 29 naxals were killed in Chhattisgarh on Tuesday (April 16), in what is one of the biggest operations against the naxals in recent times.Replying to the question by a journalist who asked the Congress spokesperson if the party was playing politics over the issue, the Congress leader said that the party didn't want to do any politics over the issue. However, she added that the encounter should be investigated.She extended her condolences to the shaheeds (martyrs) killed in the encounter and the security officials injured in the encounter.Earlier, IG Bastar P Sundarraj had said that the autopsy of the bodies was on and that a large cache of arms and ammunition had been recovered from the Naxal cadre killed in the encounter."Yesterday, an encounter broke out between security forces and Naxalites, which lasted for around 4 hours...Teams of DRG and BSF cordoned off the area and as a result, 29 CPI Maoist bodies were recovered, out of which 15 were female and 14 were male. Arms and ammunition were recovered in large quantities from the spot. The autopsy of the bodies of the Maoists is underway," IG Sundarraj said.This is not the first time that Congress leader Supriya Shrinate is in news for the wrong reasons of late. Recently, after Kangana Ranaut was announced as BJP candidate from Himachal Pradesh's Mandi, the Congress leader's purported post on Instagram has kicked up a political storm.

# PM Modi sends letter to NDA candidates, calls election 'extremely important'



Prime Minister Narendra Modi on Wednesday wrote personalised letters to all BJP-led National Democratic Alliance candidates contesting in the first phase of Lok Sabha elections, asking them to convey his message to voters in their respective constituencies.This election is an opportunity to connect the country's present with a bright future, Modi said in his message.BJP sources shared two of the letters sent by Modi -- one to Coimbatore candidate K Annamalai, who is also the president of the BJP's Tamil Nadu unit, in English, and another in Hindi to its chief spokesperson Anil Baluni who is contesting from Uttarakhand's Pauri Garhwal.The sources said the focus is also on taking the prime minister's message in regional languages.Expressing confidence of Annamalai's win, Modi said he will tell people of his constituency that this is not an ordinary election."In the last 10 years, the quality of life of every section of society has improved, with many of these troubles removed. Yet, a lot more is still to be done and this election will be decisive in our mission to ensure a better life for everyone," he said in a message which was also the theme of the communication to other NDA candidates too.Families across India, especially the senior members, would remember the difficulties they had gone through in the five-six decades of the Congress' rule, Modi said."This election is an opportunity to connect our present with a bright future. Every vote that the BJP gets will go towards forming a stable government and impart momentum in our journey to become a developed nation by 2047," he added.He urged BJP workers to make full use of the last few hours of the election campaign."I am aware that the summer heat poses problems to everyone. But this election is extremely important for the future of our nation. Therefore, I appeal to the voters to cast their votes early in the morning, before the heat sets in," Modi said.He told the candidates to convey his assurance to each voter that every moment of his time is dedicated to the welfare of fellow citizens.In his letter to Annamalai, a former IPS officer who quit the service to join politics, Modi congratulated him on his decision to leave a prestigious job and commit to serving the people directly.Modi said, "You have been truly instrumental in fortifying the BJP's grassroots presence across Tamil Nadu, championing critical issues including law enforcement, governance, and youth empowerment. Coimbatore stands to gain immensely from your committed leadership."Modi also praised Baluni's hardwork as a BJP leader and said he has raised development issues of Uttarakhand strongly as a Rajya Sabha member.As many as 102 seats across 21 states and Union territories will go to the polls on April 19 in the first of the seven-phase elections.

# India 'concerned' over deaths of students in US




Over a dozen young people from the country have died in America since the start of the yearThe deaths of Indian students in the US, a popular destination for studies abroad, is a 'big concern' for New Delhi, Foreign Minister Subrahmanyam Jaishankar said following a spate of such incidents.According to Times of India, 11 of the country's citizens have reportedly died under mysterious circumstances within one month in the US. Some reports put the figure at 14.The diplomat noted that the cases do not appear to be interlinked. 'Wherever anything unfortunate has happened to the students, it is of great tragedy for the family, and a big concern for us', he said. 'But our embassy or consulate has looked at every case and they're unconnected.'The Indian embassy and consulates have been asked to warn students about potentially dangerous areas of US cities, the minister said, adding that student welfare is 'very important,' with over one million Indian citizens currently studying overseas.Last week, the spokesperson for India's External Affairs Ministry noted that the causes of the deaths were multiple, and investigations in at least two recent cases were underway. He noted that 'community issues' have also been the cause in several cases, without elaborating. According to New Delhi, while some cases are suspected to be murders, others are presumed to be suicides.Earlier this month, Mohammed Abdul Arfath, 25, a student of Cleveland State University in Ohio, was found dead days after going missing. Unknown callers who demanded ransom money from his father in Telangana, India, claimed he had been abducted by a 'drug gang.' Uma Satya Sai Gadde, another Indian student, was found dead in the same US state a few days earlier.In the most shocking of these incidents, Indian MBA graduate Vivek Saini was killed in Lithonia, Georgia by a homeless drug addict who bludgeoned him with a hammer nearly 50 times. Footage of the murder, captured by CCTV cameras, later surfaced online.The Global Hindu Heritage Foundation (GHHF) has started a petition seeking an independent investigation by the FBI into the deaths, and listed 12 Indian students who had died in the US.

రాయల్ సినిమా

# బెల్లంకొండ కూడా దెయ్యం వెంట పడ్డాడు

ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో సస్పెన్స్ థ్రిల్లర్, హర్రర్, క్రైమ్ జోనర్స్ ట్రెండ్ నడుస్తోంది. చిన్న హీరోల నుంచి స్టార్స్ వరకు అందరూ ఈ జోనర్ లో కథలని ట్రై చేస్తున్నారు. కొంతమంది అయితే బిగ్ హిట్స్ అందుకుంటున్నారు. నిఖిల్ సిద్ధార్థ్ ఎక్కడికిపోతావు చిన్నవాడా అంటూ హర్రర్ జోనర్ లో మూవీ చేసి హిట్ కొట్టాడు. అలాగే సాయి తేజ్ థ్రిల్లర్ జోనర్ లో విరూపాక్ష మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ప్రస్తుతం మెగాస్టార్ విశ్వంభర ఫాంటసీ థ్రిల్లర్ జోనర్ లో చేస్తున్నాడు. విశ్వక్ సేన్ కూడా థ్రిల్లర్ జోనర్ లో మూవీస్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇలాంటి హర్రర్ థ్రిల్లర్ జోనర్ లోకి మరో యంగ్ హీరో వస్తున్నాడు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ తాజాగా కొత్త సినిమాని ఎనౌన్స్ చేశాడు. కౌశిక్ అనే కొత్త దర్శకుడితో ఈ సినిమా తెరకెక్కనుంది. కంప్లీట్ హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో ఈ మూవీ తెరకెక్కుతోందని తెలుస్తోంది. మూవీ కాన్సెప్ట్ పోస్టర్ ని రిలీజ్ చేసి సినిమా ఎనౌన్స్ చేశారు. చీకటి, వెలుగల మధ్య జరిగే యుద్ధంగా ఈ కథాంశం ఉండబోతోందని తెలుస్తోంది. పోస్టర్ బట్టి కంటెంట్ కొత్తగానే ఉండబోతోందని స్పష్టం అవుతోంది. ఇప్పటివరకు కమర్షియల్, యాక్షన్ సినిమాలతో సత్తా చాటిన బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సారి మాత్రం అవుట్ ఆఫ్ ది బౌండరీ కథతో ఈ కొత్త చిత్రం చేస్తున్నాడని తెలుస్తోంది. తేజ్ విరూపాక్ష తరహాలో ఇది కూడా పీరియాడిక్ హర్రర్ థ్రిల్లర్ గా ఉంటుందేమో అనేది చూడాలి. లీక్స్ ప్రకారం అయితే బెల్లంకొండ హీరో దెయ్యంపై రివేంజ్ తీర్చుకునే కాన్సెప్ట్ తో సినిమా ఉంటుందని సమాచారం. సినిమాలో దెయ్యాలు ఆత్మలు అంటూ పర్ఫెక్ట్ హారర్ ఎలిమెంట్స్ గట్టిగానే ఉండబోతున్నట్ల తెలుస్తోంది. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ సాగర్ కె చంద్ర దర్శకత్వంలో టైసన్ నాయుడు అనే మూవీ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది, యాక్షన్ కామెడీ జోనర్ లో ఈ సినిమా ఉండబోతోందని గతంలో వచ్చిన గ్లింప్స్ బట్టి తెలుస్తోంది. హిందీలో చేసిన ఛత్రపతి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకొని బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ తూ బ్యాక్ సినిమాలు లైన్ లో పెట్టాడు.

# బడ్జెట్ మించుతున్నా ఎక్కడ తగ్గని కన్నప్ప..!




కెరీర్ అటా ఇటా తేల్చుకోవాలనుకుని డిసైడ్ అయిన టైం లో తమ శక్తికి మించి ఫైట్ చేసేందులు సిద్ధం అవుతుంటారు. ప్రస్తుతం మంచు ఫ్యామిలీ హీరో మంచు విష్ణు చేస్తున్న ప్రయత్నం చూస్తుంటే అది నిజమే అనిపిస్తుంది. మంచు విష్ణు లీడ్ రోల్ లో ముఖేష్ కుమార్ గౌడ్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కన్నప్ప. 100 కోట్ల బడ్జెట్ తో పూర్తి చేయాలని మొదలు పెట్టిన ఈ సినిమా రోజు రోజుకి బడ్జెట్ పెరుగుతూ పోతుందని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమాలో భారీ తారాగణం సినిమాపై ఒక రేంజ్ బజ్ క్రియేట్ చేస్తుంది. మంచు విష్ణు కన్నప్పలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తుండటం సినిమాపై ఒక భారీ హైప్ తెచ్చేందుకు ఉపయోగపడుతుంది. ప్రభాస్ ను సరిగా వాడుకుంటే మాత్రం టికెట్లు తెగేందుకు అతను ఒక బిగ్ రీజన్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. ఇక మరోపక్క కన్నడ శివ రాజ్ కుమార్, మలయాళం నుంచి మోహన్ లాల్ ఇలా స్టార్ కాస్టింగ్ తో కన్నప్పని ఒక భారీ మల్టీస్టారర్ సినిమాగా తీర్చిదిద్దుతున్నారు. లేటెస్ట్ గా సినిమా కోసం బాలీవుడ్ నుంచి అక్షయ్ కుమార్ ని కూడా దించారు. సినిమాలో అక్కీ భాయ్ లార్డ్ శివ పాత్రలో కనిపిస్తారని తెలుస్తుంది. శివుడిగా అక్షయ్ కుమార్ నందీశ్వరుడిగా ప్రభాస్ అసలు ఈ కాంబినేషన్ వింటుంటేనే గూస్ బంప్స్ వచ్చేస్తున్నాయి. తీసుకున్న స్టార్ కాస్ట్ అంతటినీ పర్ఫెక్ట్ గా వాడుకుంటే మాత్రం మంచు విష్ణు కన్నప్ప నెక్స్ట్ లెవెల్ క్రేజ్ ఏర్పరచుకోవడం జరుగుతుంది. అంతేకాదు ఈ సినిమాకు అనుకున్న బడ్జెట్ ఒకటైతే ఇప్పుడు ఈ కాస్టింగ్ అంతా రావడం వల్ల సినిమాను మరింత భారీగా తీసేందుకు సిద్ధపడుతున్నారట. అందుకే మంచు విష్ణు ఈ సినిమాను ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా రూపొందిస్తున్నారని తెలుస్తుంది. కెరీర్ లో అది కూడా తను ఏమాత్రం ఫాం లో లేని టైం లో మంచు విష్ణు చేస్తున్న ఈ సాహసం అతన్ని రిస్క్ లో పడేలా చేస్తుందా లేదా ఇన్నేళ్ల తన కష్టానికి ప్రతిఫలం దక్కేలా చేస్తుందా అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా సినిమాలో యాడ్ అవుతున్న తారాగణం చూస్తుంటే మాత్రం మంచు విష్ణు కన్నప్పను తక్కువ అంచనా వేయడానికి మాత్రం లేదని అర్ధమవుతుంది. సినిమా నుంచి ఇప్పటివరకు ఒక పోస్టర్ మాత్రమే వదలగా త్వరలో సినిమా నుంచి టీజర్ ను రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు మేకర్స్.

# స్టార్ హీరోయిన్ ఐటెంతో ఆ సినిమా హీట్ పెంచారు



అజయ్ దేవగన్ హీరోగా రోహిత్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన సూపర్ హిట్ మూవీ సింగం కు సీక్వెల్ గా సింగం ఎగైన్ అనే సినిమా రాబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ సినిమాలో ఉండే సర్‌ప్రైజ్ లు మాస్ ఆడియన్స్ కి కచ్చితంగా కిక్ ఇచ్చేవి అనడంలో సందేహం లేదు. బాలీవుడ్ స్టార్ హీరోలు అక్షయ్ కుమార్ మరియు రణవీర్ సింగ్ లు 'సింగం ఎగైన్' లో కనిపించబోతున్నారు. వారు గతంలో పోషించిన పాత్రలతోనే ఈ సినిమాలో కనిపించబోతున్న ట్లు సమాచారం అందుతోంది. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో కరీనా కపూర్ ఖాన్ తో చేయిస్తున్న ప్రత్యేక సాంగ్ మాస్ ఆడియన్స్ లో హీట్ పెంచే విధంగా ఉంటుంది అంటూ మేకర్స్ చెబుతున్నారు. నేటి నుంచి ఆ పాటకు సంబంధించిన షూటింగ్ ను చేస్తున్నారు. అజయ్ దేవగన్ మరియు టైగర్ ష్రాఫ్ లు కరీనా తో కలిసి స్టెప్స్ వేస్తున్నారు. రోహిత్ శెట్టి సినిమా అంటే ఫుల్ లెంగ్త్ మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా ఉంటుంది అనడంలో సందేహం లేదు. గతంలో వచ్చిన సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా రూపొందడటంతో పాటు మల్టీస్టారర్ గా రూపొందుతున్న కారణంగా అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఈ సినిమా విడుదల కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో సింగం ఎగైన్ బాలీవుడ్ బాక్సాఫీస్ ను షేక్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. దీపికా పదుకునే హీరోయిన్ గా కనిపించబోతున్న ఈ సినిమాలో ముఖ్య పాత్రలో పూజా హెగ్డే కనిపించబోతున్నట్లుగా కూడా సమాచారం అందుతోంది.

# మన సీతకి వరల్డ్ వైడ్ అరుదైన గౌరవం



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమా లో రామ్ చరణ్ కు జోడీగా సీత పాత్రలో నటించిన ఆలియా భట్ కు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. బాలీవుడ్ లో టాప్ హీరోయిన్స్ జాబితాలో ఆలియా భట్ పేరు ముందు వరుసలో ఉంటుంది అనడంలో సందేహం లేదు. దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆలియా భట్ కి మంచి ఆధరణ ఉందని తాజాగా వెల్లడి అయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖల జాబితాను ప్రముఖ మ్యాగజైన్ టైమ్స్ వారు వెల్లడించారు. టైమ్స్ 100 జాబితాలో ఆలియా భట్ నిలిచింది. ఇండియాకు చెందిన మరికొందరు కూడా ఈ జాబితాలో నిలిచారు. కానీ సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు మాత్రం ఆలియా తప్ప మరెవ్వరూ లేరు. ఆలియా కు మాత్రమే ఈ అరుదైన ఘనత దక్కింది. బాలీవుడ్ నటికి ఇంతటి గౌరవం దక్కడం అరుదైన విషయంగా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హాలీవుడ్ లో గత ఏడాది హార్ట్ ఆఫ్ స్టోన్ అనే సినిమాతో మెరిసింది. అక్కడ ప్రేక్షకులను మెప్పించడం ద్వారా కూడా ఇప్పుడు టైమ్స్ 100 జాబితాలో ఆలియా చోటు దక్కించుకుని ఉంటుంది అంటూ విశ్లేషకులు మరియు నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు కమర్షియల్ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. పెళ్లి మరియు బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూడా ఆలియా ఇంతగా బిజీగా ఉండటం మరియు ఇలాంటి అరుదైన గౌరవాలు దక్కించుకోవడం ఆమెకే చెల్లిందని ఫ్యాన్స్ అంటున్నారు.

# ఫాహద్ ఫాజిల్ 'ఆవేశం' ఎలా ఉంది..?



మలయాళ విలక్షణ నటులల్లో ఫాహద్ ఫాజిల్ ఒకరు. తన సినిమాలతో సౌత్ ఆడియన్స్ ను మెప్పిస్తూ వచ్చిన ఫాహద్ తమిళ, తెలుగు సినిమాల్లో కూడా రాణిస్తున్నారు. అయితే మలయాళంలో మాత్రం సోలో ప్రయత్నాలతో అలరిస్తూ వస్తున్నాడు. ఫాహద్ ఫాజిల్ కొద్దిపాటి గ్యాప్ తర్వాత సోలో లీడ్ గా చేసిన సినిమా ఆవేశం. టైటిల్ కు తగినట్టుగానే సినిమాలో ఆయన పాత్ర చాలా ఆవేశంగా కనిపిస్తుంది కానీ ఆడియన్స్ కు కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ అందిస్తుంది. జితు మాధవన్ డైరెక్షన్ లో వచ్చిన ఆవేశం సినిమా రీసెంట్ గా రిలీజై ప్రేక్షకుల నుంచి మంచి టాక్ తెచ్చుకుంది. ఇంతకీ ఈ ఆవేశం కథ ఏంటి..? ఆవేశం చూసిన ఆడియన్స్ రియాక్షన్ ఏంటన్నది ఇప్పుడు చూద్దాం. ఆవేశం కథ విషయానికి వస్తే ఇది ఒక గ్యాంగ్ స్టర్ ఎంటర్టైనర్. చదువుకోవడానికి కాలేజీకి వచ్చిన ముగ్గురు కుర్రాళ్లు కాలేజీలో ర్యాగింగ్ ను భరించలేక ఒక గ్యాంగ్ స్టార్ ని సాయం అడుగుతారు. ఆ గ్యాంగ్ స్టర్ వారితో కలిసి కాలేజ్ లో వీరికి తిరుగు లేకుండా చేస్తారు. కానీ ట్విస్ట్ ఏంటంటే ఆ గ్యాంగ్ స్టర్ తో స్నేహం వల్ల ఈ కుర్రాళ్లు చిక్కుల్లో పడతారు. ఆ తర్వాత వాళ్లు ఏం చేశారన్నది సినిమా కథ. గ్యాంగ్ స్టర్ రంగా పాత్రలో ఫాహద్ ఫాజిల్ నటించగా ఆ ముగ్గురు కుర్రాళ్లు అజు, బీబీ, శాంతన్ పాత్రల్లో హిప్జ్ స్టర్, మిథున్ జై శంకర్, రోషన్ షానవాజ్ నటించారు. సినిమా కథ రెగ్యులర్ గా అనిపించినా కూడా కథనంలో దర్శకుడు తన మ్యాజిక్ చూపించాడు. ముఖ్యంగా రంగా పాత్రలో ఫాహద్ ఫాజిల్ యాక్షన్ ఇంప్రెస్ చేస్తుంది. ఇదివరకు తనను చాలావరకు సీరియస్ పాత్రలో చూశాం. ఈ సినిమాలో అతను పూర్తిగా ఎంటర్టైనింగ్ గా కనిపిస్తాడు. గ్యాంగ్ స్టర్ పాత్రలో ఆవేశంగా కనిపించినా ఫాఫా యాక్టింగ్ ఆడియన్స్ కు ఎంటర్టైన్మెంట్ అందిస్తుంది. సినిమా ఫస్ట్ హాఫ్ అంతా కాలేజ్ ఫైట్స్ రంగా బ్యాచ్ తో ఆ ముగ్గురు స్నేహితులు కలవడం చూపించారు. సెకండ్ హాఫ్ కాస్త థ్రిల్లర్ అంశాలతో ట్రాక్ తప్పించినా వర్క్ అవుట్ అయ్యింది. ఆవేశం కథ ఎంటర్టైనింగ్ వేలో చెప్పినా వెనక మదర్ సెంటిమెంట్ ఆడియన్స్ ను ఆకట్టుకుంటుంది. ముగ్గురు కుర్రాళ్లు చేసే కామెడీ.. వారితో ఫాహద్ ఫాజిల్ తో వచ్చే సీన్స్ ఇవన్నీ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. ఫాహద్ ఫాజిల్ రంగా పాత్రలో చెలరేగిపోయాడని చెప్పొచ్చు. ఈ సినిమా చూశాక ఫాహద్ ను రెగ్యులర్ సీరియస్ రోల్స్ మాత్రమే కాదు మిగతా పాత్రలకు అతన్ని ఎంపిక చేసుకుంటారు. సినిమాలో నటించిన మిగతా స్టార్ కాస్ట్ అంతా బాగా చేశారు. మలయాళ సినిమాలు ఎప్పుడు వెరైటీ స్టోరీ టెల్లింగ్ తో రెగ్యులర్ మాస్ మసాలా సినిమాలకు డిఫరెంట్ గా వస్తాయి. అయితే ఆవేశం సినిమా మలయాళంలో ఒక మాస్ మసాలా సినిమాగా చెప్పుకోవచ్చు. అందులో కూడా స్పెషల్ గా ఉండేలా దర్శకుడు ప్రయత్నించాడు. మొత్తానికి ఆవేశం స్టార్ గా ఆవేశం సినిమాతో ఫాహద్ ఫాజిల్ ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడం లో సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు.

రాయల్ స్పోర్ట్స్

# ఆ లక్ష్యంతోనే బరిలోకి దిగాం : రిషభ్ పంత్




అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్‌ను పంత్‌సేన చిత్తు చేసింది. ఆ జట్టు విసిరిన కేవలం 90 పరుగుల లక్ష్యాన్ని దిల్లీ తొమ్మిది ఓవర్లలోపే పూర్తి చేసింది. దీంతో రన్‌రేట్‌ను మెరుగుపర్చుకుని ఆరో స్థానానికి ఎగబాకింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ రిషభ్ పంత్ జట్టు వ్యూహంపై స్పందించాడు. ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే పాయింట్లతోపాటు నెట్‌రన్‌రేట్ కీలకమని.. అందుకే దూకుడుగా ఆడాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. "గుజరాత్‌తో మ్యాచ్‌లో చాలా విషయాల్లో మెరుగ్గా రాణించాం. ఛాంపియన్ ఆలోచనా విధానంతో బరిలోకి దిగాం. అలానే ఆడి విజయం సాధించాం. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు బౌలింగ్ పరంగా ఇదే అత్యుత్తమం. భారీ విజయం సాధించాలన్న లక్ష్యాన్ని ముందే ఎంచుకొన్నాం. ఛేజింగ్‌లోనూ ఇదే తీరుతో ఉన్నాం. వీలైనంత వేగంగా టార్గెట్‌ను కొట్టేయాలని భావించాం. గతంలో మా రన్‌రేట్ బాగా పడిపోయింది. దాని కోసం ఇలాంటి మ్యాచులతో మెరుగయ్యే అవకాశం దక్కుతుంది. వికెట్లు పడినా వేగంగా పరుగులు సాధించడానికే మొగ్గు చూపాం. అహ్మదాబాద్ పిచ్ చాలా బాగుంది. కీలక సమయంలో విజయం సాధించడం ఆనందంగా ఉంది" అని పంత్ వ్యాఖ్యానించాడు.

మా బ్యాటింగ్ తేలిపోయింది: గిల్

"సొంత మైదానంలో ఘోర ఓటమిని తట్టుకోలేకపోతున్నా. మా బ్యాటింగ్ అత్యంత దారుణంగా ఉంది. ఇలాంటి సమయంలో కుంగిపోకుండా.. తదుపరి మ్యాచ్‌ల కోసం సిద్ధం కావాలి. పిచ్ బాగానే ఉంది. మా తప్పిదాల వల్లే వికెట్లను చేజార్చుకున్నాం. షాట్ల ఎంపిక కూడా దీనికి కారణమే. కేవలం 90 పరుగుల లక్ష్య ఛేదనను ఆపాలంటే ఎవరైనా డబుల్ హ్యాట్రిక్ తీస్తేనే విజయం సాధించేందుకు అవకాశం ఉంటుంది. దిల్లీ ఎప్పుడూ మ్యాచ్ విన్నింగ్ రేసులోనే ఉంటుంది. ఈ సీజన్ సగం మాత్రమే ముగిసింది. మేం ఇప్పటి వరకు మూడు విజయాలు సాధించాం. మరో ఐదు గెలిచినా ప్లేఆఫ్స్‌కు చేరుకొనేందుకు అవకాశం ఉంటుంది" అని గుజరాత్ కెప్టెన్ గిల్ తెలిపాడు.

మ్యాచ్ విశేషాలు..

రిషభ్ పంత్‌కు ఏడోసారి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. దిల్లీ తరఫున వీరేంద్ర సెహ్వాగ్ (10) మాత్రమే అత్యధికంగా దీనిని సొంతం చేసుకున్న క్రికెటర్.

ఐపీఎల్‌లో బంతులపరంగా దిల్లీకిదే భారీ విజయం. గుజరాత్‌పై 67 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. అంతకుముందు ముంబయిపై (2022) 57 బంతులు మిగిలి ఉండగా గెలిచింది.

ఐపీఎల్‌లో 90ం టార్గెట్‌ను అతి తక్కువ ఓవర్లలో పూర్తి చేయడం ఇది మూడోసారి. ఇప్పుడు గుజరాత్‌పై దిల్లీ 8.5 ఓవర్లలో లక్ష్య ఛేదన చేసింది. అంతకుముందు రాజస్థాన్‌పై కొచ్చి (2011లో 98 పరుగులు) 7.2 ఓవర్లు, రాజస్థాన్‌పై ముంబయి (2021లో 91 పరుగులు) 8.2 ఓవర్లలో పూర్తి చేసి గెలిచాయి.

ఐపీఎల్ 2024 పవర్‌ప్లే ఓవర్లలో అత్యధిక వికెట్లను కోల్పోయిన జట్టుగా దిల్లీ నిలిచింది. ఇప్పటి వరకు ఆ జట్టు 13 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత లఖ్‌నవూ (12) ఉంది.

# నరైన్ అరుదైన రికార్డు.. శ్రేయస్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా

ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఏప్రిల్ 16న కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ చివరి బంతికి విజయం సాధించింది. జోస్ బట్లర్ (107 నాటౌట్‌బీ 60 బంతుల్లో 9ఐ4, 6ఐ6) చెలరేగడంతో రాజస్థాన్ 2 వికెట్ల తేడాతో కోల్‌కతాను ఓడించింది. సునీల్ నరైన్ (109బీ 56 బంతుల్లో 13ఐ4, 6ఐ6) విధ్వంసకర శతకంతో మొదట కోల్‌కతా 6 వికెట్లకు 223 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని సంజు సేన 8 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్ ఆఖరు బంతిని ఛేదించి ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సునీల్ నరైన్ చేసిన శతకం వృథా అయినా అతడు ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ బాదడంతోపాటు హ్యాట్రిక్ వికెట్ల ఘనత అందుకున్న మూడో క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. రోహిత్ శర్మ, షేన్ వాట్సన్ మాత్రమే ఇదివరకు ఈ రికార్డు నెలకొల్పారు. ఈ విండీస్ మాంత్రికుడు 2013లో పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో డేవిడ్ హస్సీ, గుర్‌కీత్ సింగ్, అజామ్ మహమూద్‌ను వరుస బంతుల్లో ఔట్ చేసి హ్యాట్రిక్ సాధించాడు.

రోహిత్ హ్యాట్రిక్ ఎప్పుడంటే?

ఐపీఎల్ ఆరంభంలో కొన్ని సీజన్ల పాటు రోహిత్ శర్మ డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ తరఫున ఆడాడు. 2009లో ఆ జట్టు తరఫున ముంబయిపై హ్యాట్రిక్ సాధించాడు. అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్, జేపీ డుమినిలను పెవిలియన్‌కు పంపి ఈ ఫీట్ అందుకున్నాడు. కొన్నాళ్లకు ముంబయి జట్టుకు మారిన రోహిత్ శర్మ 2012లో కోల్‌కతాపై సెంచరీ చేశాడు. ఐపీఎల్ 17 సీజన్‌లో ఇటీవల చెన్నైపై అతడు మూడంకెల స్కోరు అందుకుని రెండో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక షేన్ వాట్సన్ విషయానికి వస్తే అతడు చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, హైదరాబాద్‌లపై సెంచరీలు సాధించాడు. ఈ ఆసీస్ ఆల్‌రౌండర్ 2014లో రాజస్థాన్ తరఫున ఆడుతూ హైదరాబాద్‌పై హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. శిఖర్ ధావన్, మోయిసెస్ హెన్రిక్స్, కర్ణ్ శర్మలను ఔట్ చేసి ఈ ఫీట్ అందుకున్నాడు.

శ్రేయస్ అయ్యర్‌కు రూ. 12 లక్షల జరిమానా

రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్ నమోదు చేసినందుకు కోల్‌కతా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు ఐపీఎల్ నిర్వాహకులు రూ. 12 లక్షలు జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఆ జట్టు స్లో ఓవర్‌రేట్ నమోదు ఇదే తొలిసారి కావడంతో జరిమానాతో సరిపెట్టారు. మరోసారి ఇది పునరావృతం అయితే కెప్టెన్‌కు రూ. 24 లక్షల ఫైన్‌తోపాటు ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా తుది జట్టులోని 11 మందికి రూ. 6 లక్షల చొప్పున లేదా వారి మ్యాచ్ ఫీజ్‌లో 25 శాతం ఏది తక్కువైతే అది.. జరిమానాగా విధిస్తారు. మూడోసారి తప్పిదానికి పాల్పడితే రూ. 30 లక్షల జరిమానాతో పాటు ఒక మ్యాచ్ ఆడకుండా నిషేధం విధిస్తారు. ఈ సీజన్‌లో దిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ స్లో ఓవర్‌రేట్ కారణంగా రెండుసార్లు జరిమానా ఎదుర్కొన్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com